# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

## హరీశ్ రావుకు అస్వస్థత...



సంపుటి : 09 సంచిక : 159 పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం- 17 - జూన్- 2025

## కేటీఆర్ కు మద్దతుగా నిలిచిన కవిత



- కేటీఆర్ పై ఏసీబీ విచారణ నేపథ్యంలో కవిత మద్దతు
- ప్రధాన సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే విచారణలంటూ ఆరోపణ
- తమ పార్టీ నేతలు, కార్యకర్తలను అడ్డుకుంటున్నారని మండిపాటు

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఆయన సోదరి, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మద్దతుగా నిలిచారు. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో ఏసీబీ చేపట్టిన విచారణ నేపథ్యంలో

## రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త!

- రేపటి నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ
- మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి
- సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలని మంత్రులకు సూచన
- రాష్ట్రంలో ఉన్న 34 వైద్య కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు.



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు శుభవార్తను అందించింది. రేపటి నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేయనుంది. ఈ రోజు జరిగిన మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల గురించి కూడా ముఖ్యమంత్రి చర్చించారు. జిల్లా నేతలతో ఇన్‌ఛార్జ్ మంత్రులు సమన్వయం చేసుకోవాలని ఆయన ఆదేశించారు.

### వైద్య కళాశాలలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న

వివరాలు 2లో..

## ఫార్ములా-ఈ కేసులో కేటీఆర్ పై ఆరోపణలు

- నేడు ఏసీబీ సుదీర్ఘ విచారణ
- హెచ్ఎండీఏ నిధుల దుర్వినియోగంపైనే ప్రధానంగా ప్రశ్నలు
- ఎఫ్ఈఓకు నిధులు బదిలీ చేశా, లబ్ధి పొందలేదన్న కేటీఆర్



ఫార్ములా-ఈ కార్ రేస్ నిర్వహణలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో బీఆర్ఎస్ వర్కింగ్

## రేవంత్ రెడ్డిని కేటీఆర్ రెచ్చగొడుతున్నారు



- కవిత జైలుకెళ్లి బీసీ ఎజెండా ఎత్తుకున్నారన్న సీతక్క
- కేటీఆర్ కూడా జైలుకి వెళ్లాలనుకుంటున్నారని ఎద్దేవా
- తోడేళ్లలా దోచుకుని వినయం నటిస్తున్నారని మండిపాటు

## పవన్ కళ్యాణ్ అణుబాంబ్ లాంటోడు..



2లో..

- పవన్ కళ్యాణ్ అణుశక్తి లాంటి విభిన్న స్వభావాలు కలిగిన నాయకుడని కొనియాడారు.
- విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి సమర్థవంతమైన మార్గం.
- అణుశక్తి లాంటి విభిన్న స్వభావాలు కలిగిన నాయకుడు పవన్ కళ్యాణ్' అని స్పష్టం

అమరావతి : జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై ప్రశంసల జల్లు కురిపించారు ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ నాగబాబు . పవన్ కళ్యాణ్ అణుశక్తి లాంటి విభిన్న స్వభావాలు కలిగిన నాయకుడని కొనియాడారు. నేడు ఆస్ట్రేలియాలోని పెర్త్ నగరానికి చెందిన ఎన్.ఆర్.ఐ. జన సైనికులు, వీర మహిళలతో వర్చువల్ సమావేశంలో శాసన మండలి సభ్యులు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు

## యోగా నిర్వహణలో కొత్త రికార్డ్ సృష్టించబోతున్నాం

- విశాఖపట్నంలో [illegible] లక్షల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు.
- ఒక్కచోటే మూడు లక్షల మందితో యోగా చేసేలా ఏర్పాట్లు చేశామని అన్నారు.
- ఏపీవ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగా డేలో పాల్గొంటారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.
- ఏపీవ్యాప్తంగా 2 కోట్ల మంది యోగా డేలో పాల్గొంటారని చెప్పారు.
- దాదాపు 3.4 లక్షల మందికి ఒకేచోట ఏర్పాట్లు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.



మిగతాది 2లో

విశాఖపట్నం: నగరంలో నిర్వహించే యోగా కార్యక్రమంతో కొత్త రికార్డ్ సృష్టించబోతున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉద్ఘాటించారు. పదేళ్ల తర్వాత ఏపీలో అతిపెద్ద యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇవాళ(సోమవారం) విశాఖపట్నంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈనెల 21వ తేదీన నిర్వహించే యోగా డే సందర్భంగా బీచ్ రోడ్‌లో యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లని పరిశీలించారు. బీచ్ రోడ్ నుంచి రుషికొండ వరకు

## మోదీకి సైప్రస్ అత్యున్నత పురస్కారం.. 140 కోట్ల భారతీయులకు దక్కిన గౌరవం



- ★ సైప్రస్ ప్రభుత్వ అవార్డు 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్టు ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు.
- ★ ఇరుదేశాల సంస్కృతి, సోదరభావం, వసుదైవ కుటుంబ భావనకు ప్రతీక అని చెప్పారు.
- ★ సైప్రస్ అవార్డు అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని,

నికోసియా: సైప్రస్ పర్యటనలో ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ఆ దేశ అత్యున్నత పురస్కారం 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మకరియోస్ 3' ను ప్రధానం చేశారు. ప్రధాని ఈ గౌరవాన్ని స్వీకరిస్తూ ఇరుదేశాల మధ్య ఉన్న స్నేహానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు. మిగతా..2లో


## మాపై నమ్మకంతో మూడు సార్లు గెలిపించారు

- ఎన్‌డీఏ సర్కార్ చర్యలతో పేదరికం చాలా తగ్గిందన్న ఎంపీ పురందేశ్వరి
- రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర సహాయం అందిస్తోందని వెల్లడి
- ప్రజలు తమపై నమ్మకంతో కేంద్రంలో 3 సార్లు ఎన్డీయే కూటమిని గెలిపించారని తెలిపారు
- కేంద్ర ప్రభుత్వం నిధులు సాధించి రాజమహేంద్రవరాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఎంపీ పురందేశ్వరి వెల్లడించారు.




ఢిల్లీ : వికసిత్ భారత్ ప్రస్థానంలో వికసిత్ ఏపీని భాగస్వామ్యం చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, మిగతా..2లో

## ఇజ్రాయెల్ అణు దాడి చేస్తే పాక్ రంగంలోకి దిగుతుంది



- 'ఇరాన్‌కు మద్దతుగా ముస్లీం దేశాలన్నీ ఏకమవ్వాలని పాక్? విజ్ఞప్తి'
- తుర్కియే, సౌదీ, పాకిస్థాన్ ఇతర దేశాలతో ఇస్లామిక్ ఆర్మీని ఏర్పాటుచేయాలి: మొహసిన్
- మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల వేళ ఇరాన్ సంచలన ఆరోపణలు

ఢిల్లీ : ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతల వేళ ఇరాన్ (ఐఆర్?జీసీ) జనరల్ మొహసిన్ రెజాయి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ అణు బాంబుతో దాడి చేస్తే పాకిస్థాన్ మిగతా..2లో

## ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం..

### ఉద్రిక్తతలపై సైప్రస్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన

- సైప్రస్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన
- అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలెడెస్ తో ద్వైపాక్షిక అంశాలపై చర్చలు
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై ఇరువురు నేతల ఆందోళన
- ప్రధాని మోదీకి సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం ప్రదానం
- రక్షణ, వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో సహకారంపై దృష్టి



2లో

ఢిల్లీ : పశ్చిమాసియాలో, ముఖ్యంగా ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల పట్ల భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలెడెస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంతో పాటు యూరప్‌లో నెలకొన్న సంఘర్షణలు కూడా వారి చర్చల్లో ప్రస్తావనకు వచ్చాయి. ఎలాంటి సమస్యనైనా చర్చల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవడమే మార్గమని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు.

## ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ కు రూ.10 లక్షల విరాళం ప్రకటించిన మంత్రి నాదెండ్ల



- ★ కొలకలూరులో సెర్ప్ ఆధ్వర్యంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటు
- ★ కోటి రూపాయల విలువైన భూమిని విరాళంగా ఇచ్చిన పొన్నెకంటి కుటుంబం
- ★ ప్రభుత్వంపై ప్రజలకు పెరుగుతున్న నమ్మకానికి ఇది నిదర్శనమన్న మంత్రి మనోహర్

అమరావతి : తెనాలి మండలం కొలకలూరు గ్రామ పంచాయతీలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్మించతలపెట్టిన ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ (సెర్ప్-ఎంఎస్ఎంఈ) అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర పౌరసరఫరాలు, విని యోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తన కుటుంబం తరపున 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా, ముఖ్యంగా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి, వారి ఆర్థిక స్వావలంబనకు బాటలు వేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. సోమవారం నాడు తెనాలిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. కొలకలూరు గ్రామానికి చెందిన పొన్నెకంటి సువర్చల శశికిరణ్ కుటుంబ సభ్యులు తమ పొన్నెకంటి పోతురాజు ట్రస్ట్ పేరు మీద మిగతా..2లో

## అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం నుంచి తప్పుకోనున్నట్లు ఇరాన్ ప్రకటన



- అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం నుంచి వైదొలగడానికి సిద్ధమవుతున్నట్లు టెహ్రాన్ ప్రకటించింది.
- ముసుగులో అణ్వాయుధాలను అభివృద్ధి చేస్తోందని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది.

# యోగా నిర్వహణలో కొత్త రికార్డ్ సృష్టించబోతున్నాం: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీఎంకు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్, ఐపీఎస్ అధికారులు వివరించారు. అనంతరం ఆంధ్ర యూనివర్సిటీలో మంత్రుల కమిటీ, అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. సెక్రటేరియట్ యూనిట్‌గా సిబ్బంది పర్యవేక్షణపై ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని నియమిస్తే జవాబుదారీ ఉండదని చెప్పారు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులకు ఎక్కేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. దాదాపు 3.4 లక్షల మందికి ఒకేచోట ఏర్పాట్లు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. విశాఖలో 5 లక్షల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక్కచోటే 3 లక్షల మందితో యోగా చేసేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ఏపీవ్యాప్తంగా 2 కోట్ల మంది యోగా డేలో పాల్గొంటారని చెప్పారు. యోగా డేలో నేవీ 11 యుద్ధ నౌకలను ప్రదర్శిస్తోందని వివరించారు. ఒక చారిత్రక కార్యక్రమానికి వేదిక విశాఖ అవుతుందని అన్నారు. 11ఏళ్ల యోగా డేకు విశాఖపట్నం అనువైన ప్రదేశమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# మోదీకి సైప్రస్ అత్యున్నత పురస్కారం.. 140 కోట్ల భారతీయులకు దక్కిన గౌరవం

సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ చేతుల మీదుగా మోదీ ఈ పురస్కారం అందుకున్నారు. రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్ తొలి అధ్యక్షుడు మకరియోస్ 3 పేరుతో ఈ అత్యున్నత పురస్కారాన్ని ఏర్పాటు చేశారు. సైప్రస్ ప్రభుత్వ అవార్డు 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్టు ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇరుదేశాల సంస్కృతి, సోదరభావం, వసుధైవ కుటుంబ భావనకు ప్రతీక అని చెప్పారు. రెండు దేశాల మధ్య క్రియాశీల భాగస్వామ్యం కొత్త శిఖరాలకు చేరుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌లో భారత ప్రధాని ఒకరు పర్యటించడం ఇదే ప్రథమం. అవార్డు ప్రదానానికి సంబంధించిన వీడియోను ప్రధాని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సైప్రస్ అవార్డు అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని, ఇరుదేశాల మధ్య స్నేహానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నామని చెప్పారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం సైప్రస్ చేరుకున్న ప్రధానికి నికోస్ క్రిస్టోడౌలిడెస్ విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికారు. సైప్రస్ పర్యటన అనంతరం కెనడాకు మోదీ పయనమవుతారు. అక్కడ జరగనున్న జీ-7 సదస్సులో పాల్గొంటారు. చివరిగా క్రొయేషియాలో అధికారిక పర్యటన జరుపుతారు.

# రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త!

34 వైద్య కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల రాష్ట్రంలోని 26 వైద్య కళాశాలల్లో ఉన్న సౌకర్యాలపై జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ సమీక్ష నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రంలోని పలు మెడికల్ కళాశాలల్లో సదుపాయాల కొరత ఉందని గుర్తించిన జాతీయ వైద్య మండలి, ఈ విషయంపై వివరణ ఇచ్చేందుకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ)లను ఈ నెల 18న ఢిల్లీకి రావాలని ఆదేశించింది. సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్ కూడా వర్చువల్ విధానంలో ఈ సమావేశంలో పాల్గొనాలని స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కళాశాలల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితిని అంచనా వేసి, నివేదిక సమర్పించడానికి అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఆయా కళాశాలల్లో అవసరమైన అన్ని వసతులను రాబోయే మూడేళ్లలో సమకూర్చాలని సీఎం స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, అనుమతుల వివరాలను తనకు అందజేస్తే, కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో మాట్లాడి వాటిని త్వరితగతిన మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటానని రేవంత్ రెడ్డి అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాషను ఒక ఆప్షనల్ సబ్జెక్టుగా నేర్పించాలి. జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి మంచి డిమాండ్ ఉంది, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు. వైద్య, విద్య శాఖలకు సంబంధించిన అంశాలపై ప్రతి నెలా మూడో వారంలో తప్పనిసరిగా సమీక్షా సమావేశం నిర్వహించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

# కేటీఆర్ కు మద్దతుగా నిలిచిన కవిత

ఆమె మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ విచారణ జరుగుతోందని, ప్రధాన సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. "ఏ పార్టీలోనైనా లోపాలుంటే అధినేత దృష్టికి తీసుకెళ్లడం సహజం. అంతమాత్రానికే దాన్ని భూతద్దంలో చూడాల్సిన పనిలేదు. మా పార్టీలోని లోపాలను మేం సరిదిద్దుకుంటాం. మాపై ఎవరైనా దాడి చేస్తే ఊరుకోబోం" అని స్పష్టం చేశారు. తమ పార్టీ కార్యకర్తలను, నేతలను బయటకు రాకుండా అడ్డుకోవడం దారుణమని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసాను కేవలం ఒకసారే, అదీ 60 శాతం మంది రైతులకే అందించిందని కవిత విమర్శించారు. "మిగిలిన 40 శాతం మంది రైతులకు ఎప్పుడు రైతు భరోసా ఇస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలి. గత యాసంగిలో ఇచ్చినట్టు మూడు ఎకరాల లోపు భూమి ఉన్నవారికే ఇస్తారా, లేక రైతులందరికీ వర్తింపజేస్తారా అనే దానిపై ప్రభుత్వం నుంచి స్పష్టత కొరవడింది" అని ఆమె మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులకు, ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు.

# ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ కు రూ.10 లక్షల విరాళం ప్రకటించిన మంత్రి నాదెండ్ల

సుమారు కోటి రూపాయలు విలువ చేసే ఎకరం భూమిని ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వానికి విరాళంగా అందజేశారు. ఈ భూమిని సెర్ప్ అధికారులకు మంత్రి మనోహర్ సమక్షంలో అప్పగించారు. ఈ సందర్భంగా దాతల సేవా నిరతిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మంత్రి మనోహర్ మాట్లాడుతూ, కొలకలూరు గ్రామాభివృద్ధికి తమ కుటుంబం తరపున ఈ చిన్న చేయూత (రూ.10 లక్షలు) అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెరుగుతోందనడానికి ఇటువంటి భూదానాలు, విరాళాలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ద్వారా కేవలం ఉపాధి మాత్రమే కాకుండా, అవసరమైన నైపుణ్య శిక్షణ కూడా అందించి, తయారైన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి ఎగుమతులను ప్రోత్సహిస్తామని మంత్రి వివరించారు. కొలకలూరును రాష్ట్రంలోనే ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ శ్రీమతి సంజనా సింహ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఫార్ములా-ఈ కేసులో కేటీఆర్ పై ఆరోపణలు

ప్రెసిడెంట్ కేటీఆర్ విచారణ సోమవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆయనను దాదాపు ఏడు గంటల పాటు సుదీర్ఘంగా ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఉదయం ప్రారంభమైన విచారణలో సుమారు 60 ప్రశ్నలను కేటీఆర్‌పై సంధించినట్లు సమాచారం. ఫార్ములా-ఈ కేసులో ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించడం ఇది రెండోసారి. ఎఫ్ఈవో (ఫార్ములా ఈ ఆపరేషన్స్) కంపెనీ ప్రతినిధులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా దర్యాప్తు అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించారని సమాచారం. ప్రధానంగా హెచ్ఎండీఏ నిధుల దుర్వినియోగం, రాష్ట్ర మంత్రివర్గ ఆమోదం లేకుండా నిధులను ఎలా మళ్లించారన్న అంశాలపై ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించారు. ఏసీబీ ప్రశ్నలకు కేటీఆర్ సమాధానాలు చెప్పారు. హెచ్ఎండీఏ నిధులను ఎఫ్ఈవో సంస్థకు నిబంధనల ప్రకారమే పంపామని, ఈ వ్యవహారంలో తాను వ్యక్తిగతంగా ఎలాంటి లబ్ధి పొందలేదని ఆయన అధికారులకు చెప్పినట్లు తెలుస్తోంది. అగ్రిమెంట్ల వ్యవహారమంతా అధికారులే చూసుకున్నారని, స్పాన్సర్లు చివరి నిమిషంలో వెనక్కి తగ్గడంతో హెచ్ఎండీఏ నిధులతో ఫీజులు చెల్లించాల్సి వచ్చిందని కేటీఆర్ వివరించినట్లుగా తెలుస్తోంది.

# అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం నుంచి తప్పుకోనున్నట్లు ఇరాన్ ప్రకటన

ఇజ్రాయెల్‌తో ఉద్రిక్త పరిస్థితులు తీవ్రమవుతున్న వేళ ఇరాన్ కీలక ప్రకటన చేసింది. అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం నుంచి వైదొలగడానికి సిద్ధమవుతున్నట్లు టెహ్రాన్ ప్రకటించింది. ఈ విషయాన్ని ఇరాన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఇస్మాయిలీ బాఘై సోమవారం వెల్లడించారు. దీనికి సంబంధించి తమ దేశ పార్లమెంట్ ఒక బిల్లును సిద్ధం చేస్తోందని ఆయన తెలిపారు.సామూహిక జనహనన ఆయుధాల తయారీని తమ దేశం మొదటి నుంచి వ్యతిరేకిస్తోందని బాఘై స్పష్టం చేశారు. అయితే, ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఎన్‌పీటీ నుంచి తప్పుకోవాలనే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్‌పీటీ మాత్రమే కాకుండా అంతర్జాతీయ అణుశక్తి సంస్థ సభ్యత్వం నుంచి కూడా వైదొలగే అంశాన్ని ఇరాన్ పరిశీలిస్తోంది.ఇరాన్ అణు కార్యక్రమం 1950వ దశకంలో నాటి పాలకుడు షా రెజా పహ్లవీ హయాంలో అమెరికా సహకారంతో ప్రారంభమైంది. అనంతరం 1958లో ఇరాన్ అంతర్జాతీయ అణుశక్తి సంస్థలో సభ్యత్వం పొందింది. అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై ఇరాన్ 1968లో సంతకం చేయగా 1970లో ఆ దేశ చట్టసభ దీనిని ఆమోదించింది. అదే ఏడాది ఈ ఒప్పందం అమల్లోకి వచ్చింది. ఈ ఒప్పందం ప్రకారం సంతకం చేసిన ఏ దేశం కూడా అణ్వాయుధాలను తయారు చేయడం, సమకూర్చుకోవడం లేదా బదిలీ చేయడం వంటివి చేయరాదు.అయితే, ఇరాన్ పౌర అణు కార్యక్రమం ముసుగులో అణ్వాయుధాలను అభివృద్ధి చేస్తోందని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. మరోవైపు, ఇరాన్ అవసరానికి మించి యురేనియంను శుద్ధి చేస్తోందని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ కూడా గతంలో ఆందోళన వ్యక్తం చేసింది.ఈ క్రమంలో, ఇరాన్ అణుబాంబు తయారీకి దగ్గరగా ఉందన్న అనుమానంతో ఇజ్రాయెల్ ఆ దేశంపై ముందస్తు దాడులకు దిగింది. ఇప్పటివరకు నతాంజ్‌తో పాటు పలు ఇరాన్ సమాచారం.

# ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం.. ఉద్రిక్తతలపై సైప్రస్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన

మొదటి పేజి తరువాయి



గతంలో 'ఆపరేషన్ సిందూర్' సమయంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ సాగించిన పోరాటానికి సైప్రస్ మద్దతు పలికినందుకు ఆ దేశ అధ్యక్షుడికి ప్రధాని మోదీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైప్రస్‌లో పర్యటిస్తున్నారు. ఆదివారం సాయంత్రం లార్నాకా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ సాదర స్వాగతం పలికారు. రెండు దశాబ్దాల తర్వాత భారత ప్రధాని ఒకరు సైప్రస్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీకి సైప్రస్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారమైన 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్ 3'ను అందించి గౌరవించింది.

## ద్వైపాక్షిక సంబంధాలకు నూతనోత్తేజం

ఇరు దేశాల అధినేతలు ద్వైపాక్షిక సంబంధాలు, పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. రక్షణ, భద్రత, వాణిజ్యం, సాంకేతికత, ఆరోగ్య సంరక్షణ, పునరుత్పాదక ఇంధన రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పెంపొందించుకోవడంపై వారు దృష్టి సారించినట్లు ప్రధానమంత్రి మోదీ వెల్లడించారు. "ప్రజాస్వామ్యం, చట్టబద్ధమైన పాలనపై ఇరు దేశాలకు ఉన్న పరస్పర విశ్వాసమే మన సంబంధాలకు బలమైన పునాది" అని మోదీ పేర్కొన్నారు. ఈ పర్యటన ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖించడానికి సువర్ణావకాశమని ఆయన అభివర్ణించారు. సైప్రస్‌కు భారత్ అత్యంత విశ్వసనీయమైన మిత్రదేశమని అన్నారు.

## సైప్రస్‌కు శుభాకాంక్షలు

త్వరలో యూరోపియన్ యూనియన్ (ఈయూ) అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న సైప్రస్‌కు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. సైప్రస్ నాయకత్వంలో ఈయూతో భారత్ సంబంధాలు మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం లభించేందుకు సైప్రస్ తన వంతుగా ఈయూ సభ్యదేశాల మద్దతు కూడగడుతుందని ఆశిస్తున్నట్లు మోదీ తెలిపారు. సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపైనా ఇరు నేతలు చర్చించారు. సైప్రస్‌లో యోగా, ఆయుర్వేదాలకు ఆదరణ పెరుగుతుండటం పట్ల మోదీ సంతోషం వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా భారత్‌లో పర్యటించాలని సైప్రస్ అధ్యక్షుడిని మోదీ ఆహ్వానించారు. భారతీయులకు సైప్రస్ ఒక మంచి పర్యాటక కేంద్రంగా ఉందని, ఇరు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులను ప్రారంభించే అంశంపై కూడా చర్చలు జరిగాయని ప్రధానమంత్రి మోదీ వెల్లడించారు.

# మాపై నమ్మకంతో మూడు సార్లు గెలిపించారు

మొదటి పేజి తరువాయి

రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి తెలిపారు. జన్‌ధన్‌యోజన, గరీబ్ కల్యాణ్ యోజన, జల్ జీవన్ మిషన్, ఆయుష్మాన్ భారత్ సమర్థంగా అమలు చేస్తున్నామన్నారు. ఎన్డీఏ సర్కార్ చర్యలు ఫలితాలనిస్తున్నాయని, పేదరికం చాలా తగ్గిందని అన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో నిర్వీర్యమైన అమరావతి, పోలవరానికి కేంద్ర నిధులిచ్చి గాడిన పెడుతున్నామని అన్నారు. ప్రజలు తమపై నమ్మకంతో కేంద్రంలో 3 సార్లు ఎన్డీయే కూటమిని గెలిపించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిధులు సాధించి రాజమహేంద్రవరాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఎంపీ పురందేశ్వరి వెల్లడించారు. గతంలో కేవలం 7 కోట్ల మంది మాత్రమే బ్యాంకింగ్ రంగానికి దగ్గరగా ఉండేవారని, ప్రస్తుతం 52 కోట్ల మందికి సేవలు అందుతున్నాయని వెల్లడించారు. దేశవ్యాప్తంగా 15 కోట్ల మందికి జలజీవన్ మిషన్ కింద మంచినీటి సరఫరా జరుగుతోందని, 12 కోట్ల మందికి మరుగుదొడ్ల సౌకర్యం కల్పించామని ఎంపీ పురందేశ్వరి తెలిపారు.




## వికసిత్ భారత్ ప్రస్థానంలో వికసిత్ ఏపీని భాగస్వామ్యం చేస్తాము: ఎంపీ పురందేశ్వరి

ప్రజలు మాపై నమ్మకంతో, విశ్వాసంతో 3 సార్లు ఎన్డీఏ కూటమి గెలిపించారు. 2047 సంవత్సరం నాటికి మనం వికసిత్ భారత్ చేరుకోవాలి. మోడీ ఏ పథకం చేపట్టినా పేదలను కేంద్ర బిందువుగా చేసుకుని కార్యక్రమాలు చేపడతారు. గతంలో కేవలం 7 కోట్ల మంది మాత్రమే బ్యాంకింగ్ రంగానికి దగ్గరగా ఉండే వారు. కానీ ఇప్పుడు 52 కోట్ల మందికి బ్యాంకింగ్ సేవలు అందుతున్నాయి. దేశవ్యాప్తంగా 15 కోట్ల మందికి జలజీవన్ మిషన్ పథకం కింద మంచి నీటి సరఫరా అందిస్తున్నాం. 12 కోట్ల మందికి మరుగుదొడ్లు ఇచ్చాం.

# పవన్ కళ్యాణ్ అణుబాంబ్ లాంటోడు..

మొదటి పేజి తరువాయి

సమావేశం అయ్యారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'న్యూక్లియర్ అనగానే అది ఒక పేలుడు పదార్థం అనే భావన మాత్రమే సాధారణంగానే అందరిలో ఉంటుంది. న్యూక్లియర్ అంటే అణుశక్తి. అణుశక్తి వలన అనేక ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఇది కార్బన్-రహిత శక్తి వనరు. పర్యావరణానికి మంచిది. విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి సమర్థవంతమైన మార్గం. ఇంకా ఇది వైద్య రంగంలో, పరిశ్రమలలో ఉపయుక్తమవుతోంది. అణుశక్తి ద్వారా నీటిని కూడా శుద్ధి చేయవచ్చు. అణుశక్తి లాంటి విభిన్న స్వభావాలు కలిగిన నాయకుడు పవన్ కళ్యాణ్' అని స్పష్టం చేశారు.



## జైలు నుంచి జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు విడుదల

జనసేన పార్టీపై అభిమానంతో పార్టీకి ఆర్థిక సహకారం అందజేస్తున్న ఆస్ట్రేలియాలోని పెర్త్ నగరానికి చెందిన ఎన్. ఆర్.ఐ. జన సైనికులు, వీర మహిళలకు నాగబాబు కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి పాలన ఏడాది కాలంలోనే ప్రజలకు చేరువైందని చెప్పారు. పయ్యావుల కేశవ్ ఆర్థిక శాఖ మంత్రిగా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో సఫలీకృతం అవుతున్నారని, "తల్లికి వందనం" పథకంలో భాగంగా 67 లక్షల మంది విద్యార్థులకు గానూ రూ. 10,091 కోట్లు ఒకే రోజు అర్హుల ఖాతాల్లో జమ చేయడం అద్భుతమైన అంశమని అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా సంవత్సరం ప్రారంభమైన మొదటి రోజు 80 శాతం మంది పిల్లలకు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు అందజేయటం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నం పెట్టడం అభినందనీయమన్నారు.

## విశాఖ డెయిరీలో అగ్నిప్రమాదం

ఈ విషయంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాత్ర గణనీయమైందని, 55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు సహా రైతు సంక్షేమానికి పలు నిర్ణయాలు తీసుకున్నామని అన్నారు. అదేవిధంగా పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వినూత్నమైన సంస్కరణలతో రాష్ట్ర పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి కోసం పవన్ కళ్యాణ్ కేవలం ఒక్క ఏడాదిలోనే రూ. 308 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రజల మన్ననలు అందుకున్నారని అన్నారు. సంక్షేమంతోపాటు అభివృద్ధిపై కూడా ఎక్కువ దృష్టి సారించాలనే కూటమి ప్రభుత్వం ఆలోచనల మేరకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రవాణాకు ప్రధాన వనరు అయిన రోడ్ల నిర్మాణం, మరమ్మతులకు ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు.

## రాయచోటి రెవెన్యూ అధికారుల ఇళ్లల్లో తనిఖీలు.. భారీగా నకిలీ రికార్డులు, డీఫారాలు

పశువుల దాహార్తిని తీర్చేందుకు గ్రామాల్లో నీటి తొట్టెల నిర్మాణం, ఏజెన్సీవాసుల డోలీ కష్టాలు తీర్చేందుకు ఏజెన్సీ ప్రాంతాలకు రహదారుల నిర్మించే ప్రక్రియను చేపట్టారని చెప్పారు. సర్పంచుల వినతి మేరకు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, జాతీయ పండుగలైన స్వాతంత్ర, గణతంత్ర దినోత్సవం వేడుకలకు ప్రతీ ఏడాది గ్రామస్థాయిలో రూ. 10 వేలు, మండల స్థాయిలో రూ. 25 వేలు కేటాయించిన ఘనత పవన్ కే దక్కుతుందని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలతో కూడిన రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రజల ఆశీర్వాదంతో ఏర్పాటైన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజల ఆకాంక్షలను తీర్చడం కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తోందని అన్నారు.

## సచివాలయ ఉద్యోగుల బదిలీలకు విధివిధానాలివే!


అనేక సమస్యలను, ఆర్థిక సవాళ్లను దాటుకుని ఏడాది కాలంలోనే 'పేదల సేవలో', 'పెన్షన్లు', 'అన్న క్యాంటీన్లు', దీపం-2, 'తల్లికి వందనం', 'మత్స్యకార సేవలో' లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమల్లోకి తెచ్చామని అన్నారు. మెగా డిఎస్సీతో దాదాపు 16 వేలకు పైగా టీచర్ ఉద్యోగాలు భర్తీ చేస్తూ, ఇరిగేషన్ ప్రాజెక్టు పనులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే కార్యక్రమం చేపట్టామని, రాజధాని నిర్మాణం, పోలవరం పనులను మళ్లీ గాడినపెట్టి, రైల్వే జోన్ సాధించడం, స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించడం కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమైందని అన్నారు.

# ఇజ్రాయెల్ అణు దాడి చేస్తే పాక్ రంగంలోకి దిగుతుంది

మొదటి పేజి తరువాయి

రంగంలోకి దిగుతుందని హెచ్చరించారు. ఇరాన్‌పై దాడికి ప్రతిగా ఇజ్రాయెల్‌పై పాకిస్థాన్ అణుబాంబు వేస్తుందని తెలిపారు. దీనిపై పాక్ అధికారిక ప్రకటన చేయనప్పటికీ గతంలో ఇరాన్‌కు పలుమార్లు మద్దతు తెలపడంతో ఈ వ్యాఖ్యలు నిజమనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల వేళ ఇరాన్ సంచలన ఆరోపణలు చేసింది. తమ దేశంపై ఇజ్రాయెల్ అణుబాంబును ప్రయోగిస్తే పాకిస్థాన్ రంగంలోకి దిగుతుందని హెచ్చరించింది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ అణుదాడికి పాల్పడితే ప్రతిగా పాకిస్థాన్ ఆ దేశంపై న్యూక్లియర్ అటాక్ చేస్తుందని ఇరాన్‌కు చెందిన ఐఆర్?జీసీ జనరల్ మొహసిన్ రెజాయి అన్నారు. ఇరాన్ ప్రభుత్వం ఆధీనంలోని టెలివిజన్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ అణు దాడి చేస్తే ఇస్లామాబాద్ కూడా టెల్‌అవీవ్‌పై అణుబాంబును ప్రయోగిస్తుందని, పాక్ నుంచి ఈ మేరకు హామీ వచ్చిందని మొహసిన్ చెప్పారు. ఇరాన్‌కు మద్దతుగా ముస్లిం దేశాలన్నీ ఏకమవ్వాలని పాక్ విజ్ఞప్తి చేసిందని తెలిపారు. టెహ్రాన్‌లో ఇంకా ప్రపంచానికి తెలియని, దాగి ఉన్న ఎన్నో సామర్థ్యాలు ఉన్నాయని కూడా మొహసిన్ చెప్పారు.





## 'ఇరాన్?కు మద్దతుగా పాకిస్థాన్? '

తుర్కియే, సౌదీ, పాకిస్థాన్ ఇతర దేశాలతో కలిసి ఇస్లామిక్ ఆర్మీని ఏర్పాటుచేయాలని మొహసిన్ పేర్కొన్నారు. ఆయా దేశాలు ఇరాన్ యూనిఫామ్ వేసుకోవడానికి సిద్ధంగా లేవన్నారు. వీటిల్లో ఒక్క దేశమైనా ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపితే రాత్రికి రాత్రే ప్రాంతీయ బలబలాలు మారిపోతాయన్నారు. ఇరాన్ ఆరోపణలపై పాకిస్థాన్ ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే, ఇజ్రాయెల్‌తో ఎప్పుడు ఘర్షణ తలెత్తినా ఇరాన్‌కు పాకిస్థాన్ మద్దతునిస్తోంది. అంతకుముందు ఇజ్రాయెల్ అణ్వాయుధ శక్తిపై పాకిస్థాన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయెల్ సృష్టించే ఘర్షణలపై పాశ్చాత్య ప్రపంచం ఇప్పటికైనా ఆందోళన చెందాలని పాక్ రక్షణ మంత్రి ఖావాజా అసీఫ్ కోరారు. ఇజ్రాయెల్?ను ఇలాగే పోషించడం ప్రపంచానికే వినాశకరమైన పరిణామాలను కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్ ఐఆర్?జీసీ జనరల్ మొహసిన్ ఆరోపణలకు బలం చేకూరుతోంది. ప్రపంచంలో ప్రస్తుతం ఇజ్రాయెల్, పాకిస్థాన్?తో పాటు 9 దేశాల వద్ద అణ్వాయుధాలు ఉన్నాయి.

# మన పర్యాటకులకు సైప్రస్ మంచి ప్రదేశం

భారత్, సైప్రస్‌కు అత్యంత విశ్వసనీయ దేశమని ప్రధాని మోదీ అన్నారు. ఆ దేశంలో పర్యటిస్తున్న ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సైప్రస్‌కు యూరోపియన్ యూనియన్ అధ్యక్ష పదవి అవకాశం రావడంపై శుభాకాంక్షలు తెలిపారు. సైప్రస్ నాయకత్వంలో ఈయూతో మరింత మెరుగైన సంబంధాలు ఏర్పడతాయని అన్నారు. భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కోసం సైప్రస్, యూరోపియన్ యూనియన్ మద్దతు సాధిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.

ఇది యుద్ధాల కాలం కాదు!

సైప్రస్ అధ్యక్షుడిని భారత్ పర్యటనకు ఆహ్వానిస్తున్నట్లు మోదీ చెప్పారు. వీలైనంత త్వరగా భారత్‌కు రావాలని కోరుకుంటున్నామని అన్నారు. సైప్రస్ నాయకత్వంలో భారత్, మధ్యప్రాచ్యం, ఈయూ మధ్య వ్యాపార సంబంధాలు మెరుగుపడతాయని భారత్ ఆశిస్తోందని పేర్కొన్నారు. ఇది యుద్ధాల కాలం కాదు, చర్చలతోనే పరిష్కారాలు లభిస్తాయమని ఉద్ఘాటించారు.

గౌరవంగా భావిస్తున్నా!

సైప్రస్, భారత్ రెండు కూడా యుద్ధాన్ని కోరుకోవట్లేదని స్పష్టం చేశారు. దేశాల మధ్య సుహృద్భావ చర్చలు జరిగినప్పుడే శాంతి వికసిస్తుందని మోదీ అన్నారు. సైప్రస్ అత్యున్నత పురస్కారం తనకు ఇవ్వడాన్ని గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. పశ్చిమ ఆసియాలో యుద్ధ వాతావరణం తొలగిపోవాలని భారత్, సైప్రస్‌లు ఆకాంక్షిస్తున్నాయని వెల్లడించారు. మరోవైపు, భారత్ త్వరలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని మోదీ అన్నారు. గత 11 సంవత్సరాలలో భారత్‌లో వేగవంతమైన ఆర్థిక పరివర్తన వచ్చినట్టు చెప్పారు. సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటంలో సైప్రస్ మద్దతుకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. సైప్రస్ కంపెనీలకు భారత్‌లో పెట్టుబడులకు అనేక అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు సైప్రస్ పర్యటనలో భాగంగా ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్‌తో జరిగిన సమావేశంలో మోదీ వ్యాఖ్యానించారు. అంతకుముందు, నికోసియాలోని అధ్యక్ష భవనంలోకి సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. సైప్రస్ దళాలు రెండు దేశాల జెండాలను ప్రదర్శించాయి. ప్రధాని మోదీకి గౌరవ వందనం చేశాయి. సైప్రస్ అధ్యక్ష భవనంలో రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై మోదీ, నికోస్ చర్చించారు. అనంతరం సైప్రస్‌లో అత్యున్నత పురస్కారమైన గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్-3ని మోదీకి నికోస్ ప్రదానం

# సంపాదకీయం

## కల్లోల జీవితంపై అక్షరాల వంతెన

నోట్స్ కొనే డబ్బుల్లేక, ఖాళీ సిగరెట్ పెట్టె మీద టీచర్ చెప్పిన పాఠాలు రాసుకుని, వాటిని దారాలతో కుట్టి, చూరుకు వేలాడ దీసి, తీరిక సమయాల్లో చదువుకుని... ఇలాంటి కల్లోల జీవితం లోంచి కమ్యూనిస్టుగా, రచయితగా, అనువాదకుడిగా ఆదర్శవంతమైన జీవితం లోకి ఎదిగారు ఆలూరి భుజంగరావు. శిక్షించకపోతే చదువు రాదని పిల్లల కండ్లలో మిరియపు గంధం పెట్టడం, తల్లిదండ్రులే తమ పిల్లల్ని కమ్మరి దగ్గరికి తీసుకెళ్లి కాళ్లకు సంకెళ్లు వేయించడం వంటి అమానుష పద్ధతులు పాటించే కాలంలో%-% మూడోతరగతి వాచకం కొనమని గొడవపెట్టినందుకు కొనలేని దుస్థితిలో తండ్రి చింతబరికతో చావ బాదడంతో భుజంగరావు గారి చదువు అర్థాంతరంగా ఆగిపోయింది. తర్వాతేముందీ... గోళీలాటలూ, బీడీలు కాల్చడాలూ, ఇంట్లో బియ్యం ఎత్తుకెళ్లి సినిమాలు చూడ్డం, చిరుతిళ్లూ, చిల్లర తిరుగుళ్ళూనూ! తొమ్మిదో ఏట పొట్టకూటి కోసం పాట్లు మొదలయ్యాయి. వృద్ధుడైన తండ్రి వల్ల పూట గడవని స్థితిలో భుజంగరావు అన్నలతో కలిసి మధూకరం (భిక్ష) తెచ్చేవారు. పదేళ్ల వయసులోనే హోటల్ కార్మికుడిగా చేరి 23వ ఏట దాకా గుంటూరు, బెజవాడ, తెనాలి, బాపట్ల, చేబ్రోలు పట్టణాల హోటళ్లలో చాకిరీ చేశారు. తిండీ నిద్రా అక్కడే. తెల్లవారు జామున 4 గంటల నుండి రాత్రి 10 గంటలవరకూ పొగలో సెగలో పని. పొట్టకూటి కోసం అలా పాట్లు పడుతూనే హిందీ, తమిళం, కన్నడం, భాషల్ని నేర్చుకున్నారు. కథలు రాశారు. అవి చదివిన కష్టమర్లు హోటల్లో ఈయన్ని చూసి "ఆ రచయిత ఈయనా!" అని మొహం తిప్పుకుపోయే వారట. ఖాళీ సమయాల్లో పుస్తకాలు చదవడం చూసి యజమానులు కస్సుమ నేవారు. నెల జీతంతో పాటు బీడీలకు అర్ధణా దక్షిణ ఇచ్చేవారు. అవి కాల్చుకోడానికి పది నిమిషాల విరామం ఇచ్చే వారు. బీడీ కాల్చక పోతే అర్ధణాతోపాటు ఆ విరామమూ పోతుందని బీడీలు కాల్చారు. ఓ పక్క హోటల్లో పనిచేస్తూనే, సంగీతం నేర్చుకోవాలన్న ఒక గురువు సలహా ప్రకారం తెల్లవారుజామున చలిలో స్వరసాధన కోసం పార్కులో కూర్చుని, ఎలుగెత్తి అరిచి, లాభం లేదని విరమించుకున్నారు. కొన్నాళ్ళు చిత్రకళ అభ్యసించి థియేటర్లలో బోర్డులు రాసి చేతులు కాల్చుకున్నారు. సురభి నాటక సంస్థలో చేరి చిట్టిపొట్టి వేషాలేశారు. మద్రాసువెళ్లి పూట భోజనమూ, ఐదు రూపాయల కూలీకి 'గొల్లభామ', 'నారద నారద' సినిమాల్లో అతిథి పాత్రలేశారు. దుర్భర జీవితాన్ని గడుపుతూనే హిందీ భాషా సాహిత్యాల అధ్యయనం కోసం హిందీ నేర్చుకున్నారు. ఆయనకు హిందీ నేర్పిన గురువు కూడా ఒక హోటల్ పనివాడే కావడం విచిత్రం. పలక కూడా కొనుక్కోలేని దీన స్థితి చూసి పాపం ఆ గురువే పలక కొనిచ్చాడు. మద్రాసులో అద్దెగది. చింకిచాప కూడాలేని దుస్థితి. ఒక వార్తా పత్రిక మీద పడుకుని మరో పత్రికను కప్పుకుని కాలక్షేపం చేశారు. బ్రతకడానికి హిందీ ట్యూషన్లు చెబుతానంటే, అందుకోసం 'రాష్ట్రభాష' పరీక్ష పాసవ్వాలి గానీ, రాహుల్ సాంకృత్యాయన్నీ, ప్రేమచంద్‌నీ చదివి హిందీ పాఠాలు చెబుతానంటే ఎలా? అని పెదవి విరిచారట. హోటల్లో చదువుకుంటే యజమాని ఒప్పుకోడు కాబట్టి రోడ్డుపక్కన కూర్చుని చదువుకున్నారు. అభ్యుదయ సాహిత్యాన్ని అధ్యయనం చేశారు. "గోర్కీ జీవితం, 'అమ్మ' నవలా నాకెంత ఇష్టమంటే కడుపుకి ఆపరేషన్ చేయించుకున్నపుడు దాన్ని తల కింద పెట్టుకుని పడుకున్నాను" అన్నారు. ఉద్యోగానికి ఎసరు వస్తుందని తెలిసి కూడా మేడే ప్రదర్శనలో పాల్గొన్నారు. అలా హోటల్లో పని కూడా పోయింది. రచనా వ్యాసంగంలోకి అడుగు పెట్టి 'కుక్క ఆత్మకథ', 'అంతా గమ్మత్తు', 'దిక్కు మొక్కు లేని జనం', 'ప్రజలు అజేయులు' వంటి నవలలు, 'సాహిత్య బాటసారి శారద' జీవిత చరిత్రా రాశారు. ప్రేమ్ చంద్, రాహుల్ సాంకృ త్యాయన్, కిషన్ చం దర్, యష్ పాల్, సరోజ్ దత్తాల రచనలను తెలుగు లోకి అనువదించారు. 'వెలుగురవ్వల జడి'లో తన అనుభవాలను వివరించారు.' 'ప్రభాత్' పత్రికకు సంపాదకులుగా ఉన్నారు.


## నవ్వే నేరమౌనా?



మనుషులకు సహజసిద్ధమైన మనోల్లాస ప్రకటన నవ్వు. మాటలు రాని పసికందుల మొదలుకొని, వయోవృద్ధుల వరకు అందరూ నవ్వుతారు. నవ్వు ఒక విశ్వజనీన భాష. కొందరు అనునిత్యం చిరునవ్వులు చిందిస్తూ ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారు. ఇంకొందరు తాము నవ్వుతూ, ఎదుటివారిని కూడా నవ్విస్తుంటారు. అరుదుగా అతితక్కువ మంది ఉంటారు %-% వారు నవ్వరు, ఎదుటివారు ఉల్లాసంగా నవ్వుతూ, ఆనందంగా ఉంటే ఏమాత్రం భరించలేరు. నవ్వేవారు తమను చూసే నవ్వుతున్నారేమోననే భ్రమలోపడి లోలోన కుమిలి కునారిల్లిపోతారు. జీవితంలో నవ్వేరు గని మనుషులను చూసి మిగిలిన లోకం జాలిపడటం తప్ప చేయగలిగిందేమీ లేదు. నవ్వు ఒక ఆరోగ్య లక్షణం. పసిపిల్లలు బోసినవ్వులు చిందిస్తుంటారు. బాల్యంలో నవ్వే నవ్వుల సంఖ్య వయసు పెరిగిన తర్వాత క్రమంగా తగ్గిపోతుంది. ఎంత ఎదిగినా పెద్దలు కూడా సమయ సందర్భాలను బట్టి నవ్వుతుంటారు. వైద్య పరిశోధనల ప్రకారం పసిపిల్లలు రోజుకు దాదాపు నాలుగు వందల సార్లు నవ్వులొలికిస్తారు. పెద్దలు రోజులో కనీసం ఇరవైసార్లయినా నవ్వుతారు. సంతోషకరమైన జీవితం గడిపేవారు నలభైసార్లకు పైబడి కూడా నవ్వుతారు. 'నవ్వడం ఒక భోగంబీ నవ్వించడం ఒక యోగంబీ నవ్వకపోవడం ఒక రోగం' అన్నారు జంధ్యాల. నవ్వేరుగని రోగులే హాయిగా నవ్వుతూ కనిపించే మనుషులను చూసి కుళ్లుకుంటారు. 'ఒకరిని నవ్వమని శాసించలేముబీ కాని నవ్వవద్దని శాసించినాబీ నవ్వకూడదని భీష్మించుకొని కూర్చొనినా నవ్వు రాక మానదు... అసలు మన నవ్వుకి కొన్ని చోట్ల అర్థం పర్థం లేకపోవటం కూడ కద్దు' అని 'తెలుగు హాస్యం' రచయిత ముట్నూరి సంగమేశం అన్నారు. ఆయన మాటలు అక్షర సత్యం. నవ్వమని ఎవరో శాసిస్తే నవ్వు రాదు. నవ్వొద్దని ఆంక్షలు విధిస్తే, వచ్చే నవ్వు రాకుండా మానదు. 'నవ్వు ఒక దిద్దుబాటు చర్య. పెడదారి పట్టినవారిని సన్మార్గంలోకి తీసుకురావడానికి, చాదస్తాలను సరిదిద్దడానికి నవ్వు చేయూతనిస్తుంది' అన్నారు ఫ్రెంచ్ తత్త్వవేత్త హెన్రీ బెర్గ్‌సన్. 'నవ్వులేని రోజు దండగ రోజు' అన్నాడు ప్రపంచ ప్రఖ్యాత హాస్యనటుడు చార్లీ చాప్లిన్. 'మానవ జాతి చేతిలో గొప్ప ప్రభావవంతమైన ఆయుధం ఉంది, అదే నవ్వు' అన్నారు అమెరికన్ రచయిత మార్క్ ట్వైన్. నవ్వు అంటే నవ్వులాట కాదు, నవ్వును నిర్వచించడం అంత తేలిక కాదు. నవ్వులోని సంక్లిష్టత నిర్వచనాలకు అందనిది. 'నవ్వవు జంతువుల్ నరుడు నవ్వును, నవ్వులు చిత్తవృత్తికిన్/ దివ్వెలు కొన్ని నవ్వులెటు తేలవు కొన్ని విషప్రయుక్తముల్/ పువ్వులవోలె ప్రేమరసముల్ వెలిగ్రక్కు విశుద్ధమైనవే/ నవ్వులు సర్వ దుఃఖదమంబులు వ్యాధులకున్ మహౌషధుల్' అన్నారు జాషువా. పురాణకాలంలో నవ్వు వల్ల అపార్థాలు, అనర్థాలు వాటిల్లిన సందర్భాలు రెండు ఉన్నాయి. వాటిలో ఒకటి మహాభారతంలోని పాంచాలి నవ్వు కురుక్షేత్ర సంగ్రామానికి దారితీసిన వైనం తెలిసినదే! మరొకటి రామాయణంలో లక్ష్మణుడి నవ్వు. రాముడి పట్టాభిషేక సమయంలో లక్ష్మణుడికి రెప్పలు మూతబడ్డాయి. పద్నాలు గేళ్ల అరణ్యవాస కాలంలో అన్నాళ్లూ రాని నిద్ర పట్టాభిషేక వేడుక జరుగుతున్నప్పుడే రావాలా అనుకుంటూ లక్ష్మణుడు తనలో తాను నవ్వుకున్నాడు. అతడి నవ్వు సీతారాములు సహా ఆ వేడుకలో కొలువుదీరిన వారందరిలోనూ రకరకాల అపార్థాలకు తావిచ్చింది. పాంచాలి నవ్వు అనర్థాలకు దారితీస్తే, లక్ష్మణుడి నవ్వు అపార్థాలకు దారితీసింది. కేవలం ఈ రెండు ఉదంతాలను ఉదహరిస్తూ, 'నవ్వు నాలుగు విధాల చేటు' అనే నిర్ధారణకు రావడం పూర్తిగా అసమంజసం. నవ్వులలో రకరకాలు ఉన్నాయి. మన ప్రాచీన అలంకారికులు నవ్వులను ఆరు రకాలుగా విభజించారు. అవి: స్మితం, హసితం, విహసితం, ఉపహసితం, అపహసితం, అతిహసితం. నవ్వుకు నానా ప్రయోజనాలు ఉన్నాయి. నవ్వు మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందిబీ రోగ నిరోధక శక్తిని పెంచుతుందిబీ గుండె జబ్బులను నివారిస్తుంది. నవ్వు వల్ల ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆధునిక వైద్యశాస్త్రం చెబుతోంది. రాజరికాలు కొనసాగిన కాలంలో రాజులను నవ్వించడానికి విదూషకులు ఉండేవారు. రాజకీయాలతోను, రణతంత్రాలతోను బుర్రలు వేడెక్కిన ప్రభువులకు విదూషకులు తమ హాస్యంతో మనోల్లాసం కలిగించి, వినోదపరచేవారు. పలువురు ఆస్థాన కవులు చమత్కార పద్యాలతో ప్రభువులను నవ్వించేవారు. నేటి ప్రజాస్వామ్యంలోని ప్రభువుల కంటే రాజరికాల నాటి ప్రభువులే హాస్యాన్ని ఆదరించడంలో చాలా నయం అనిపిస్తారు. నవ్వించే విదూషకులకు, కవులకు వారు నజరానాలు ఇచ్చి, గౌరవించేవారు. హాస్యాన్ని ఆస్వాదించాలంటే కాస్త హాస్యప్రియత్వం, చమత్కారాభిరుచి ఉండాలి. ఆనాటి ప్రభువుల్లో అవి కొంత మెండుగా ఉండేవి. హాస్యం కోసం ఆనాటి కవులు బూతులు కూడా ప్రయోగించేవారు. 'నీతులకేమి ఒకించుక/బూతాడక నవ్వు దొరకు పుట్టదు ధరలో/ నీతులు బూతులు లోక ఖ్యాతులురా' అన్నాడు చౌడప్ప. ఆనాటి కవులు ప్రభువుల తీరుతెన్నులను, సామాజిక పరిస్థితులను తెగనాడటానికి పదునైన వ్యంగ్యంతో అధిక్షేప పద్యాలు రాశారు. ఆ పద్యాల్లోని వ్యంగ్యం కటువుగా ఉన్నా, నవ్వు తెప్పిస్తుంది. అంతమాత్రాన ఆ ప్రభువులెవరూ ఆ కవులను శిక్షించిన దాఖలాలు లేవు. పాపం, సత్తెకాలం మారాజులు వాళ్లు. మనోభావాల శకం మొదలయ్యాక నవ్వుల వివాదాలు న్యాయస్థానాల ముందుకు వెళుతున్నాయి. నవ్వులను తాళలేని పాలకుల విన్యాసాలు నవ్వులపాలవుతున్నాయి.

## నవ్విపోదురు గాక..!


'ఆరు సూపర్ సిక్స్ హామీలూ పూర్తయ్యాయి. గుర్తుపెట్టుకోండి. ఇంకా ఎవరైనా సూపర్ సిక్స్ అని మాట్లాడితే, వారికి నాలుక..." అంటూ వాక్యం మధ్యలో చంద్రబాబు కాస్త విరామం పాటించారు. ఆ ప్రెస్ మీట్‌ను టీవీల్లో చూస్తున్న వాళ్లకు నాలుకను కోసేస్తా అంటారేమో అనే అనుమానం రావడం సహజం. ఎందుకంటే, గత ఏడాదికాలంగా హామీల అమలు గురించి గట్టిగా ప్రశ్నించిన వారి మీద కేసులు పెట్టడం, ఏదో వంకతో జైలుకు పంపించడం అందరూ గమనిస్తూనే ఉన్నారు గనుక! చంద్రబాబు పాటించిన వాక్య విరామంలో గట్టి హెచ్చరికను పంపించే ఉద్దేశం కూడా ఉండవచ్చు. విరామం తర్వాత వాక్యాన్ని 'మందం' అనే మాటతో ముగించారు. అంటే ఇకముందు ఎవరైనా సరే సూపర్ సిక్స్ అమలు కాలేదని మాట్లా డితే వారి నాలుక మందం అనుకోవాలి. వాక్య విరామ హెచ్చరిక కూడా వారికి వర్తిస్తుందనుకోవాలి సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన 'తల్లికి వందనం' నిధుల విడుదల సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ఈ పరోక్ష హెచ్చరిక జారీ చేశారు. 'తల్లికి వందనం' పథకాన్ని కూడా 2025%-%26 అకడమిక్ ఇయర్ కోసం విడుదల చేశారు. బకాయి పడిన గత సంవత్సరం నిధులు హుష్ కాకే! మిగిలిన ఐదు పథకాల సంగతి? వాటినెప్పుడు అమలు చేశారు? దీపం పథకం కింద ఏటా ఇవ్వాల్సిన మూడు ఉచిత సిలిండర్ల బదులు రెండు ఇచ్చారు. సరే, అది కూడా అమలైంది. 'అన్నదాత సుఖీ భవ' కింద రైతుకు ఇస్తానన్న రూ. 20 వేల నగదు సాయానికి కూడా ఓ అంటకత్తెర కథ చెప్పారు. ఈ నెల 20న కేంద్రం విడుదల చేసే రెండు వేలతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఒక విడత విడుదల చేస్తామని చెప్పారు. కేంద్రం మూడు విడతల్లో విడుదల చేసే ఆరు వేలకు మరో 14 వేలను మూడు విడతల్లో కలిపి అందజేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. బకాయి పెట్టిన గతేడాది సొమ్ము అటకెక్కినట్టే! మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణానికి ఆగస్టు 15న ముహూర్తం పెట్టినట్టు చెప్పారు. పూర్తి వివరాలు తెలియాలి. సూపర్ సిక్స్‌లో భాగంగా ఉన్న మరో రెండు అతి కీలకమైన పథకాలను మాత్రం దేవుడి ఖాతాలో వేస్తున్నట్టు చంద్రబాబు చెప్పారు. పందొమ్మిది నుంచి యాభై తొమ్మిది సంవత్సరాల మధ్య వయసున్న మహిళలందరికీ 'ఆడబిడ్డ నిధి' కింద నెలకు రూ.1500 చొప్పున ఏటా 18,000 రూపాయలను జమ చేస్తా మని కూటమి ఇచ్చిన ఎన్నికల హామీ. ఇప్పుడు దాన్ని పీ%-%ఫోర్ అనే పథకంతో లింక్ చేస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. అంటే ఆడబిడ్డల అదృష్టాన్ని డబ్బున్న వారి ఔదార్యంతో ముడి వేశారన్నమాట. ఎన్నికల హామీ ప్రకారం ఈ పథకానికి దాదాపు ఏటా 35 వేల కోట్లు అవసరమని అంచనా. ఇంతటి ఔదార్యాన్ని పి%-%ఫోర్ పథకం ద్వారా పిండుకోవాలట! ఇది అయ్యే పనేనా? సూపర్ సిక్స్‌లో మరో ముఖ్యమైన హామీ నిరుద్యోగ భృతి. ప్రతి నిరుద్యోగికి నెలకు మూడు వేల రూపాయల చొప్పున చెల్లించాల్సి ఉంది. పన్నెండు నెలలు బకాయి పెట్టారు. ఇప్పుడు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంతో జత చేస్తామని చెబుతున్నారు. అసలు




రాష్ట్రంలో నిరుద్యోగులు ఎంతమంది? నైపుణ్య శిక్షణ ఎంతమందికి ఇస్తారు? అందులో ఈ మూడు వేల రూపాయలు పోషించే పాత్రేమిటి? అనే మీమాంసలనవసరం. ఈ పథకానికీ పాడె కట్టినట్టే. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల్లో యాభ య్యేళ్లు నిండిన ప్రతివారికీ పెన్షన్ అమలు చేస్తామని మరో కీలకమైన వాగ్దానాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చారు. దాని గురించి ఏడాది గడిచిపోయినా ఇప్పటికీ మాటా లేదు, ముచ్చటా లేదు. కూటమి విడుదల చేసిన మేనిఫెస్టోను విశ్లేషిస్తే ఒక్క మొదటి యేడాదికే రూ. 80 వేల కోట్లకు పైగా వాగ్దాన భంగానికి పాల్పడినట్టు తేలింది. ఎన్నికల ప్రచారం సందర్భంగా కూటమి నాయకులు ఫ్లాగ్ షిప్‌గా పెట్టుకున్న సూపర్ సిక్స్‌లోనే అరకొరగా రెండు, అత్తెసరుతో మరో రెండు ప్రకటించారు. భారీగా వ్యయమయ్యే ఇంకో రెండు పథకాలకు తిలోదకాలొదిలేశారు. ఫ్లాగ్‌షిప్ సంగతే ఇట్లా ఉంటే మిగతా మేనిఫెస్టో హామీల గురించి చర్చించడానికేముంటుంది? మోసం చేశారని ఆవేశపడటం తప్ప. మేనిఫెస్టో మీద, దాని హామీల మీద చర్చ జరగడం కూడా కూటమి సర్కార్ సహించడం లేదు. మేనిఫెస్టోను పూర్తిగా అమలు చేశామని వారు చెబుతున్నారు. అందరూ అదే చెప్పాలి. ఇందుకు భిన్నంగా ఎవరూ మాట్లాడకూడదు. పత్రికల్లో గానీ, టీవీల్లో గానీ, సోషల్ మీడియాలో గానీ ఇందుకు భిన్నమైన సమాచారం రాకూడదు. వస్తే రెడ్‌బుక్ నోరు తెరుస్తుంది. రెడ్ బుక్ ఆదేశాలతో దాదాపు వెయ్యిమంది సోషల్ మీడియా కార్యకర్తల మీద కేసులు నమోదయ్యాయి. పలువురిని అరెస్టు చేశారు. పలు కుటుంబాలు ఇంకా వేధింపులకు గురవు తున్నాయి. 70 మంది పాత్రికేయులపై కేసులు పెట్టారు. పదిమందిపై దాడులు చేశారు.

## ఇజ్రాయెల్ బాధ్యతారాహిత్యం

గాజాలో నరమేధం కొనసాగిస్తూనే పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ మరో కుంపటి రాజేసింది. ఎలాంటి కవ్వింపూ లేకుండానే శుక్రవారం ఇరాన్‌పై దాడులకు దిగి రాజధాని టెహ్రాన్‌తో సహా అనేకచోట్ల బాంబుల వర్షం కురిపించింది. 200 యుద్ధ విమానాలు ఏకబిగిన సాగించిన ఈ దాడుల్లో ఇరాన్ సైన్యంలో కీలక పాత్ర పోషిస్తున్న సైనిక దళాల చీఫ్, ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కమాండర్, ఇరాన్ ఎమర్జెన్సీ కమాండ్ చీఫ్‌ల ప్రాణాలు తీయటంతో పాటు అణు కార్యక్రమంలో చురుగ్గా ఉంటున్న ఆరుగురు శాస్త్రవేత్తలను హతమార్చింది. ఇరాన్ అణు స్థావరాలను కూడా లక్ష్యం చేసుకున్నట్టు సమాచారం. ఆ దేశంపై తమ యుద్ధం ఆగదని కూడా ఇజ్రాయెల్ ప్రకటించింది. ప్రతీకారంగా ఇరాన్ వంద డ్రోన్‌లతో సాగించిన దాడి పెద్దగా ఫలించిన వైనం కనబడట్లేదు. అమె రికా అధ్యక్ష ఎన్నికలప్పుడూ, అధికారం స్వీకరించాకా ట్రంప్ ఇరాన్‌తో అణు ఒప్పందం గురించి పదేపదే ప్రకటనలు చేశారు. కానీ ఇజ్రాయెల్ దుందుడుకు చర్య చూస్తుంటే ఆ ప్రకటనల్లోని నిజా యతీ ప్రశ్నార్థకమైంది. ఎందుకంటే అమెరికా లోపాయకారీ అనుమతి లేకుండా ఆ దేశం ఇలాంటి దాడులకు తెగించే అవకాశం లేదు. తాజా దాడుల్ని ఖండించకపోగా ఒప్పందం కోసం వస్తున్న అవకాశాలను ఇరాన్ కాలదన్నుకుంటున్నదని, ఇదే కొనసాగితే పరిస్థితి విషమం కావొచ్చని శుక్ర వారం ఆ దేశాన్ని ట్రంప్ హెచ్చరించిన తీరు దిగ్భ్రాంతి కలిగిస్తుంది. నిజాయతీ ఉంటే అణు ఒప్పందంపై చర్చలు కొనసాగుతుండగా ఈ దాడులేమిటని ఇజ్రాయెల్‌ను నిలదీసి ఉండాలి. చర్చలే అణు ఒప్పందానికి సంబంధించినవైనప్పుడు ఇరాన్ అణు శాస్త్రవేత్తల్ని హత్య చేయటం నేరపూరితమని చెప్పివుండాలి. ఆ పని చేయకపోగా ఇజ్రాయెల్ దాడుల్లో తమ ప్రమేయం లేదని, కనుక పశ్చిమాసియాలోని అమెరికన్ స్థావరాలపై ప్రతీకార దాడులకు దిగొద్దని ఇరాన్‌ను హెచ్చరించింది. ఇరాన్‌తో అణు ఒప్పందం గురించి తన దూతల ద్వారా చర్చలు మొదలెట్టాక వాటిని భగ్నం చేసే చర్యకు పాల్పడవద్దని ఆ మధ్య ఇజ్రాయెల్‌కు ట్రంప్ సూచించారు. అయితే అమెరికా విధిస్తున్న షరతులు తమకు సమ్మతం కాదని మూడు రోజుల క్రితం ఇరాన్ ప్రకటించాక పరిస్థితి మారింది. వాస్తవానికి వచ్చే ఆదివారం అమెరికా%-%ఇరాన్‌ల మధ్య మరో దఫా చర్చలు జరగాల్సి ఉంది. తాజా దాడుల తర్వాత వాటిని నిలిపివేస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. అణుబాంబు వైపుగా అడుగులేస్తున్నదని ఇరాన్‌పై ఆరోపణలు చేసేవారు ఏ కవ్వింపూ లేకుండానే ఇజ్రాయెల్ దాడులు చేయటాన్ని ఏ రకంగా సమర్థిస్తారు? ఈ దాడులకు 24 గంటల ముందు పశ్చిమాసియా దేశాల్లోని తమ సైనికాధికారుల కుటుంబాలు వెనక్కి



వచ్చేయాలంటూ పిలుపునివ్వటం, ఇరాక్ నుంచి దౌత్య వేత్తల్ని కూడా వెనుదిరగమని అమెరికా చెప్పటం గమనార్హం. వాస్తవానికి గత కొన్ని నెలలుగా ఇజ్రాయెల్‌కు విమానాలూ, క్షిపణులూ, ఇతర ఆయుధాలు పంపిస్తూ తాజా దాడులకు అమెరికాయే పూర్వరంగాన్ని సిద్ధం చేసిందా అనే అనుమానం కలుగుతోంది. అసలే ప్రపంచం పలు సంక్షోభాలతో కొట్టుమిట్టాడుతోంది. కరోనా మహమ్మారి కాటేయటంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నీ తీవ్రంగా దెబ్బతిని ఉన్నాయి. అయిదేళ్లు కావస్తున్నా ఏ దేశమూ పూర్తిగా కోలుకున్న దాఖలా కనబడటం లేదు. అంతక్రితమే 1991లో కువైట్‌పై ఇరాక్ సాగించిన యుద్ధం మొదలుకొని ఇరాన్, సౌదీ అరేబియాల మధ్య టర్కీ, సిరియాల మధ్య తీవ్ర ఘర్షణలు సాగాయి. ఉగ్రవాదాన్ని అంతమొందించే పేరిట ఇరాక్‌పై అమెరికా, పాశ్చాత్య దేశాలు కొనసాగించిన యుద్ధం, లిబియాలో కల్లోలం సృష్టించి గడాఫీని అంతం చేయటం వంటి పరిణామాల నుంచి పశ్చిమాసియా ఇంకా కోలుకోలేదు. అక్కడ చాలా దేశాల్లో సాయుధ ముఠాలు పరస్పరం తలపడు తున్నాయి. ఇజ్రాయెల్%-%పాలస్తీనా వైరం సరేసరి. ఉక్రెయిన్‌తో యుద్ధానికి దిగిన రష్యా బయట కొచ్చే మార్గం తెలియక కొట్టుమిట్టాడుతోంది. దాన్నుంచి సాయం అందే దారులు మూసుకు పోవటంతో సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ మిలిటెంట్ల దాడుల తర్వాత దేశం విడిచి పరార య్యారు. ఇప్పుడక్కడ అమెరికా మద్దతుతో ఒకప్పటి అంతర్జాతీయ ఉగ్రవాది మహమ్మద్ అల్%-% షారా దేశాధ్యక్షుడయ్యాడు. సరిగ్గా నెలరోజుల క్రితం గల్ఫ్ సహకార మండలి (జీసీసీ) సదస్సుకెళ్లిన ట్రంప్ ఆయనపై పొగడ్తల వర్షం కురిపించారు. ఇలా పశ్చిమాసియా రకరకాల క్లేశాలతో ఇప్పటికీ నెత్తురోడుతూ ఉండగా దాన్ని మరింత ఊబిలోకి నెట్టేలా తాజా పరిణామాలున్నాయి. ఇరాన్‌పై దాడి జరిగితే తాము మౌనంగా ఉండ బోమని ఆ మధ్య రష్యా అధ్యక్షుడు పుతిన్ హెచ్చరించారు. అదే జరిగితే ఇజ్రాయెల్ తరఫున అమెరికా నేరుగా రంగంలోకి దిగుతుంది. సారాంశంలో ఇజ్రాయెల్ దుందుడుకు చేష్టలు, అమెరికా గుడ్లప్పగించి చూడటం ఒక్క పశ్చిమాసియాను మాత్రమే కాదు... ప్రపంచాన్నే యుద్ధం అంచుల్లోకి నెడుతున్నాయి. తాను అధికారంలోకొచ్చాక ఇరాన్‌తో 46 ఏళ్లుగా కొనసాగుతున్న వైరానికి స్వస్తి పలుకుతానని, ప్రపంచంలో ఏ మూలనా అమెరికా సైన్యం ఉండాల్సిన అవసరం లేకుండా చేస్తానని అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో చెప్పిన మాటలు ట్రంప్ మరిచారా? ఈ యుద్ధం కొనసాగితే తక్షణం హోర్ముజ్ జలసంధి మూతబడి ప్రపంచ దేశాలకు పోయే 25 శాతం ముడిచమురు, సహజ వాయు రవాణా నిలిచిపోతుంది. పర్యవసానంగా అంతంతమాత్రంగా ఉన్న ఆర్థిక వ్యవస్థలుమరింత కుంగుతాయి. ఇక అమెరికా, రష్యా, చైనాలు నేరుగా దిగితే జరిగే పరిణామాలు ఊహకందని ఉత్పాతాన్ని సృష్టిస్తాయి. అగ్రరాజ్యాలు... ముఖ్యంగా అమెరికా తమ మూర?త్వాన్ని విడనాడి ఇజ్రాయెల్‌ను దారికి తేవాలి. లేనట్టయితే భవిష్యత్తరాలు క్షమించవు.

# అసత్య ప్రచారం చేస్తున్న జీనియస్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయ్యాలి

## - స్టూడెంట్స్ యూనియన్ నాయకులు మహేష్ గోవర్ధన్ నాయుడు



కర్నూలు సిటీ : అనుమతులు రాకపోయినప్పటికీ అడ్మిషన్లు ఓపెన్ అయ్యాయని మీ పిల్లల బంగారు భవిష్యత్తు ఉంటుందని అసత్య ప్రచారాలు చేస్తున్న జీనియస్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆర్ఎస్ఎఫ్,డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రిపబ్లికన్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మహేష్ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ నగర అధ్యక్షుడు గోవర్ధన్ నాయుడు లు మాట్లాడుతూ బెంగళూరు బేస్ ప్లే స్కూల్ సిస్టం అని ఎటువంటి క్వాలిఫైడ్ లేని టీచర్లను నియమించుకుంటూ ఇన్స్పైరింగ్ ఫ్యాకల్టీ అంటూ క్వాలిటీ ఎడ్యుకేషన్ అంటూ అడ్వాన్స్ అండ్ ప్లే మెథడ్స్ టీచింగ్ అంటూ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ ఉంటుందంటూ రండి కలసి నడుద్దాం అంటూ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ముఖ్యంగా దేవనకొండ ,పత్తికొండ లో అనుమతులు లేకపోయినప్పటికీ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. దేవనకొండ లో నూతనంగా నిర్మిస్తున్న విద్యాసంస్థ రేకుల షెడ్డు లో మరియు పెట్రోల్ బంకు పక్కనే ఉంది దానికి మాత్రం విద్యాశాఖ అధికారులు అనుమతులు ఉన్నయి అంటు తప్పుడు ప్రచారాలు చేయ్యడం జరిగుతుంది. అలాగే రంగురంగుల కరపత్రాలతో ,ఫ్లెక్సీలతో తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మరియు విద్యార్థులను మోసం చేస్తున్నారని రేకుల షెడ్డులో తరగతులు నిర్మిస్తూ ఎటువంటి ప్లేగ్రౌండ్ ,వివిధ డిపార్టుమెంట్స్ నుండి అనుమతి పత్రలు లేకపోయినప్పటికీ పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవడం చాలా సిగ్గుచేటు దీన్ని పూర్తిస్థాయిలో విద్యార్థి సంఘాలు గా వ్యతిరేకిస్తున్నాం . ఇప్పటికైనా మోసాలకు పాల్పడుతున్నటువంటి ఆ యాజమాన్యాలపై చర్యలు తీసుకోకపోతే అనుమతులు లేని విద్యాసంస్థలపై ప్రత్యక్ష దాడులు ఉంటాయని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు మధు,వంశి,అంజి తదితరులు పాల్గొన్నారు .

# అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా :సిపిఎం





ఆత్మకూరు : అర్హులైన పేదలందరికీ కూటమి ప్రభుత్వం రెండు సెంట్ల ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ స్థలాల్లో కాపురం ఉన్న పేదలందరికీ 30 జీఓ ప్రకారం పట్టాలి ఇవ్వాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీకార్యదర్శి ఏ. రణధీర్, నాయకులు పి మా భాష, జి నాగేశ్వరరావు, కోరారు.. సోమవారం పట్టణంలోని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, పక్కా గృహాలు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, గత అనేక సంవత్సరాల నుంచి ప్రభుత్వ స్థలాల్లో కాపురం పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని స్థానిక సిపిఎం కార్యాలయం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఎంపీడీవో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి రామ్ నాయక్ అధ్యక్షతన వహించారు ఏ. రణధీర్ మాట్లాడుతూ పేదలకు సెంట్ న్నారా ఇస్తామంటున్నారు గతంలో మూడు సెంట్లు ఇచ్చారు ఇప్పుడు రెండు సెంట్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి గత ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారు గత వైసీపీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కొనకుండా గత ప్రభుత్వంలో ఇచ్చిన స్థలాలు ఇచ్చారని, దాంట్లో కూడా అనేక





మందికి తొలగించారన్నారు.మేము అధికారంలోకి వస్తే పట్టణాలలోని పేదలందరికీ రెండు సెంట్లు స్థలం, గ్రామాలలో మూడు సెంట్లు స్థలం కేటాయించి తమ ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కనుక ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేర్చాలని అన్నారు. అలాగే 2001 2003లో ఇచ్చిన పటాదారులకు గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలలో కూడా చాలామంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా పట్టాలు రద్దు చేశారని అలాగే జగనన్న కాలనీలలో స్థలాలు వచ్చిన పేదలు వేల రూపాయలు ఖర్చు చేసుకొని ఇల్లు నిర్మించుకుంటే హైవేలో మీ స్థలాలు పోయాయి మీకు కొత్త స్థలాలు ఇస్తామన్నారు కానీ ఆ స్థలాలు నేటికీ ఇవ్వలేదన్నారు. 2001 23లో పట్టాలు వచ్చి నేటి వరకు స్థలాలు రానివారికి అలాగే అర్హులైన పేదలందరికీ జగనన్న కాలనీలలో హైవేలో స్థలాలు పోయిన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించుకునేందుకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, అర్హులైన పేదలందరికీ పెన్షన్స్ ఇవ్వాలని, పట్టణంలో ప్రభుత్వ స్థలాల్లో గత అనేక సంవత్సరాల నుంచి కొట్టాలు వేసుకొని కాపురమున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రత్న రాధిక గారు మాట్లాడుతూ సర్వే చేయించి ఇళ్లస్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ పట్టణ ఏ. సురేంద్ర, వీరన్న, షైక్ ఇస్మాయిల్, చందా వారి వెంకటేశ్వర్లు, బిఎస్ వలి , ఏ. కిరణ్, పాల శివుడు,మహమ్మద్,గణపతి, నబి,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# సజ్జల రామకృష్ణారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి



నందికొట్కూరు : వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ పొలిటికల్ అడవైజరి కమిటీ కో- ఆర్డినేటర్, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి 67 వ పుట్టినరోజు సందర్భంగా సోమవారం నందికొట్కూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకట స్వామి శుభాకాంక్షలు తెలిపారు. అమరావతి లోని కేంద్ర కార్యాలయంలో సజ్జలను లబ్బి వెంకట స్వామి కలసి శాలువాతో సన్మానించారు. ఆయన నిండు నూరేళ్లు వర్ధిల్లాలి అని లబ్బి వెంకట స్వామి ఆకాంక్షించారు. సజ్జల రాజకీయ సేవలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంతో అవసరం అని లబ్బి కొనియాడారు

# ఏఓ గా బాధ్యతలు చేపట్టిన సురేష్ బాబు



తుగ్గలి :- తుగ్గలి మండల వ్యవసాయాధికారి గా సురేష్ బాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. మండలకేంద్రమైన తుగ్గలిలోని వ్యవసాయ కార్యాలయం కి చేరుకుని మండల వ్యవసాయాధికారిగా ఆయన బాధ్యతలు తీసుకున్నారు. ఏఈఓ లు బాలసరస్వతి, మల్లేష్ , లక్ష్మీనారాయణ, విఏఏ లోహిత్, యంపిఈఓ స్రవంతి ఆయన కి ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ బదిలీలలో భాగంగా దేవనకొండ మండలం నుండి తుగ్గలి మండలానికి వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న పవన్ కుమార్ గడివేములకి బదిలీ అయ్యారని ఆయన తెలిపారు.



# డిటి గా బాధ్యతలు చేపట్టిన సుదర్శన్

తుగ్గలి :- తుగ్గలి మండల డిప్యుటీ తహసీల్దార్ గా సుదర్శన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ బదిలీలలో భాగంగా పత్తికొండ ఆర్డీఓ కార్యాలయం నుండి తుగ్గలి మండలానికి వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ నాగరాజు కోడుమూరు కి బదిలీ అయ్యారని ఆయన తెలిపారు.

# శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం కొత్తరామాపురం గ్రామంలో ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక



ఆత్మకూరు : పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఇన్చార్జ్ మున్నంగి నాగరాజు మాదిగ సలహా మేరకు ఎంఎస్పి అండ్ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు చిలుక రాబిన్సన్ మాదిగ మరియు జిల్లా అధికార ప్రతినిధి బాషాపోగుల. దరగయ్య మాదిగ సహకారంతో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు మండలం ఇన్చార్జి వాదం . నాగశేషులు మాదిగ అధ్యక్షతన కో ఇన్చార్జులు , వి పుల్లయ్య, నాని, ఎన్.శ్యామ్ ఆధ్వర్యంలో కొత్తరామాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ అండ్ ఎం ఎస్ పి మరియు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వాదం నాగ శేషులు మాట్లాడుతూ అన్న గారి ఆదేశాలు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల కమిటీలను పునర్నిర్మాణం చేసుకొని ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం ను జూలై 7 తేదీన పెద్ద ఎత్తున జరుపుకోవాలని అందుకు ప్రతి గ్రామంలో జెండా దిమ్మెలను ఏర్పాటు కూడా చేసుకోవాలని ఆయన తెలియజేయడం జరిగింది ఇందుకు ప్రతి గ్రామంలో ఉన్న నాయకులు కార్యకర్తలు చొరవ తీసుకొని నడుము కట్టి ముందుకు కొనసాగాలని అంతేకాకుండా మనం





సాధించుకున్న వర్గీకరణ ఫలాలను మన బిడ్డలకు అందేటట్టు మన వంతు సహాయ సహకారాలు వాళ్లకు అందించాలి వాళ్లకు వర్గీకరణ ఫలాలు అందాలంటే ముందుగా మన బిడ్డలను మనం కష్టపడి చదివించుకుని వాళ్లను ప్రయోజకులుగా చేయడానికి మన వంతు కృషి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెస్ పి కమిటీ ఎమ్మార్పీఎస్కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఎం ఎస్ పి.అధ్యక్షునిగా మద్దూరు.షాబోలు . భాస్కర్ మాదిగ, ను మిగతా నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ కమిటీకి అధ్యక్షునిగా పల్లె.రవి కుమార్ మాదిగ మరియు మిగతా నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమములో గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా .



ఆత్మకూరు : ఆత్మకూరు : అర్హులైన పేదలందరికీ కూటమి ప్రభుత్వం రెండు సెంట్ల ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ స్థలాల్లో కాపురం ఉన్న పేదలందరికీ 30 జీఓ ప్రకారం పట్టాలి ఇవ్వాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీకార్యదర్శి ఏ. రణధీర్, నాయకులు పి మా భాష, జి నాగేశ్వరరావు, కోరారు.. సోమవారం పట్టణంలోని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, పక్కా గృహాలు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, గత అనేక సంవత్సరాల నుంచి ప్రభుత్వ స్థలాల్లో కాపురం పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని స్థానిక సిపిఎం కార్యాలయం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఎంపీడీవో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి రామ్ నాయక్ అధ్యక్షతన వహించారు ఏ. రణధీర్ మాట్లాడుతూ పేదలకు సెంట్ న్నారా ఇస్తామంటున్నారు గతంలో మూడు సెంట్లు ఇచ్చారు ఇప్పుడు రెండు సెంట్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి గత ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారు గత వైసీపీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కొనకుండా గత ప్రభుత్వంలో ఇచ్చిన స్థలాలు ఇచ్చారని, దాంట్లో కూడా అనేక మందికి తొలగించారన్నారు.మేము అధికారంలోకి వస్తే పట్టణాలలోని పేదలందరికీ రెండు సెంట్లు స్థలం, గ్రామాలలో మూడు సెంట్లు స్థలం కేటాయించి తమ ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ





ఇచ్చారన్నారు. ఆ హామీని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కనుక ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేర్చాలని అన్నారు. అలాగే 2001 2003లో ఇచ్చిన పటాదారులకు గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలలో కూడా చాలామంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా పట్టాలు రద్దు చేశారని అలాగే జగనన్న కాలనీలలో స్థలాలు వచ్చిన పేదలు వేల రూపాయలు ఖర్చు చేసుకొని ఇల్లు నిర్మించుకుంటే హైవేలో మీ స్థలాలు పోయాయి మీకు కొత్త స్థలాలు ఇస్తామన్నారు కానీ ఆ స్థలాలు నేటికీ ఇవ్వలేదన్నారు. 2001 23లో పట్టాలు వచ్చి నేటి వరకు స్థలాలు రానివారికి అలాగే అర్హులైన పేదలందరికీ జగనన్న కాలనీలలో హైవేలో స్థలాలు పోయిన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించుకునేందుకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, అర్హులైన పేదలందరికీ పెన్షన్స్ ఇవ్వాలని, పట్టణంలో ప్రభుత్వ స్థలాల్లో గత అనేక సంవత్సరాల నుంచి కొట్టాలు వేసుకొని కాపురమున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రత్న రాధిక గారు మాట్లాడుతూ సర్వే చేయించి ఇళ్లస్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ పట్టణ ఏ. సురేంద్ర, వీరన్న, షైక్ ఇస్మాయిల్, చందా వారి వెంకటేశ్వర్లు, బిఎస్ వలి , ఏ. కిరణ్, పాల శివుడు,మహమ్మద్,గణపతి, నబి,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ఏడాది పాలనా వైఫల్యాలపై వైయస్సార్సీపీ పుస్తకాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి.



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణం వైఎస్ఆర్ సీపీ కార్యాలయం నందు కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలపై వైయస్ఆర్సీపీ పుస్తకాన్ని ఆవిష్కరించిన శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి అనంతరం ప్రెస్ మీట్ లో పాల్గొనడం జరిగింది. కూటమి ఏడాది పాలనతో మరియు వైయస్ జగన్ పాలనను ప్రజలు పోల్చి చూస్తున్నారు. వైయస్ జగన్ అంటే నమ్మకం. చంద్రబాబు అంటే మోసం. వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం ప్రజల కోసం బంగారు భవిష్యత్తు నిర్మించింది చంద్రబాబు పాలన వాటిని విధ్వంసం చేయడానికే పరిమితమైంది. ఏడాది విధ్వంసకర పాలనకు ఈ పుస్తకం అద్దం పడుతోంది వాస్తవాలు తెలుసుకునేందుకు ప్రజలకు అందుబాటులో ఈ పుస్తకం ఉంచుతాం అని శిల్పా చక్రపాణి రెడ్డి తెలిపారుఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు,ప్రజా ప్రతినిధులు ,మహిళానాయకురాళ్లు, శిల్పన అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి కీ “తండ్రే నిజమైన హీరో…!”

## - కర్నూలు భాష్యం స్కూల్లో ఘనంగా ఫాదర్స్ డే..



కర్నూలు : ప్రతి ఒక్కరి జీవితంలో తమ తండ్రే నిజమైన హీరో అని కర్నూలు భాష్యం స్కూల్ అధ్యాపకులు అన్నారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడే ప్రతి తండ్రి సమాజంలో గొప్ప హీరో లాంటివాడే నని భాష్యం స్కూలు ప్రిన్సిపాల్ కుసుమ, హెచ్,ఎం.సఖ్యత చెప్పారు. సోమవారం కర్నూలు బాలాజీ నగర్ లోని భాష్యం స్కూల్లో ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి, ఘనంగా సన్మానించారు. భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ రాయలసీమ ఇన్చార్జి అనిల్ సూచనల మేరకు విద్యార్థుల్లో తల్లిదండ్రుల పట్ల గౌరవభావం పెంపొందించేందుకు తమ పాఠశాలలో ప్రతి ఏడాది మదర్స్ డే ,ఫాదర్స్ డే వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు. భాష్యం స్కూల్లో ఉన్నత ప్రమాణాలతో కూడినవిద్య తోపాటు నైతిక విలువలు బోధిస్తామని తెలిపారు. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు ,సమాజం పట్ల అవగాహన నేర్పుతామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు భాష్యం స్కూల్ అధ్యాపకులు ధరణి ,సాజిదా, లలిత పీఈటీలు సింహాద్రి, శివ తదితరులు పాల్గొన్నారు.



# బొల్లవరం గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన 4 మంది పిల్లలకు .

## తల్లికి వందనం అకౌంట్లోరూ. 52,000.



ఆత్మకూర్ : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం మహానంది మండలంలో తల్లికి వందనం అకౌంట్లో రూ. 52,000 మహానంది మండలం యు.బొల్లవరం గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన 4 మంది పిల్లలకు పథకం వర్తించింది వారి తల్లి అకౌంట్లో ఒక్కొక్కరికి రూ.13,000 చొప్పున రూ52,000 జమయ్యాయి. దీంతో ఆ కుటుంబం సంతోషంతో నారా చంద్రబాబునాయుడు కి మరియు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ఆ కుటుంబంలోని వారుకృతజ్ఞతలు తెలుపుట.

# ఓబీసీ సెల్ చైర్మన్ సాంబశివుడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

కర్నూలు : జిల్లా కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ డివి సాంబశివుడు ఆధ్వర్యంలో కర్నూలు నగరానికి చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ మెంబర్ ఎం సుధాకర్ బాబు , సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోనికి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో షర్మిలమ్మ నాయకత్వంలో, కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని పార్టీ కోసం కష్టపడి పనిచేస్తామని రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిగా చూడడమే మా ఆశయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు కోఆర్డినేటర్ ఎం కాశీం వలి, జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు ఈ లాజరస్, ఐ ఎన్ టి యు సి ఆర్ ప్రతాప్, అబ్దుల్ హై మరియు పార్టీలో చేరిన యువకులు బి రాజశేఖర్, వి మధు, వి వెంకటేష్, ఎం సుబ్బయ్య, అజయ్, పొట్టిసూరి, అశోక్, ఎం మధు, సుంకన్న, మనోజ్, శివ మొదలగువారు పాల్గొన్నారు.

# పాఠశాలల విద్యార్థుల భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి

## నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు.

### ఆలూరు సిఐ రవిశంకర్ రెడ్డి





ఆలూరు : ఆలూరు పట్టణంలోని పాఠశాలల విద్యార్థిని, విద్యార్థుల పట్ల ఆటోలు, బస్సులు, ఇతర వాహనాల డ్రైవర్లు అప్రమత్తంగా నడుచుకోవాలని లేని యెడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని వాహన దారులను ఆలూరు సిఐ రవి శంకర్ రెడ్డి, ఎస్ఐ మహబూబ్ బాషా హెచ్చరించారు. కర్నూల్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మరియు పత్తికొండ సబ్ డివిజనల్ పోలీస్ అధికారుల ఉత్తర్వుల మేరకు ఆలూరు సి ఐ. రవి శంకర్ రెడ్డి పర్యవేక్షణ లో ఆలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పాఠశాలలు ప్రారంభం అయిన నేపథ్యంలో విద్యార్థులను బస్సులు, ఆటోలు, ఇతర రవాణా వాహనాలలో తరలిస్తున్న డ్రైవర్లు, యజమానులు కొన్ని ముఖ్యమైన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహనదారులు ఖచ్చితంగా అర్హత గల డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన పత్రాలు, అనుమతి పర్మిట్లు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థులను వాహనంలో ఎక్కించకూడదన్నారు. విద్యార్థిని, విద్యార్థుల భద్రతను ప్రాధాన్యతగా తీసుకుని నియమ నిబంధనలకు అనుగుణంగా వాహనాలను నడపాలన్నారు. ఈ సూచనల ఉల్లంఘన వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని అందువల్ల పాఠశాల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రులు చైతన్యంగా ఉండి, విద్యార్థుల రవాణాలో జాగ్రత్తలు తీసుకోవాలనీ సంబంధిత వ్యక్తులకు ఆలూరు పోలీస్ స్టేషన్లో సిఐ రవిశంకర్ రెడ్డి, ఎస్ఐ మహబూబ్ బాషా అవగాహన కల్పించారు.

# మదాసి కురువ ల కోసం కలిసి పోరాడుదాం

## - ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి



ఆదోని : మదాసి కురువ ,మదాసి కురువల సర్టిఫికెట్ల మంజూరు కోసం కలసి పోరాడదాం అని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పిలుపునిచ్చారు. సోమవారం ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి క్యాంపు కార్యాలయం నందు మదాసి కురువ మదారి కురువ ఎస్సి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు రాష్ట్రాల నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ని కలిసి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను రెండు తెలుగు రాష్ట్రాల రెవెన్యూ అధికారులు ఇబ్బంది పెడుతున్నారని ఎమ్మెల్యే ని కలిసి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ మాదాసి మదారి కురవలు పిల్లలు చదువు లో నైనా,ఉద్యోగావకాశాల్లో, ప్రమోషన్ల విషయం లో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారందరికీ వారి జన్మ హక్కు అయిన కుల ధ్రువీకరణ పత్రాలను ఇస్తేనే న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో నీ కురవ లు ఉద్యమానికి సిద్దం కావాలని, ఉద్యమం ద్వారా మాత్రమే మదాసి కురవల, మదారి కురవల ఉనికి కనిపిస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఐక్యంగా , అన్ని వర్గాలు ఒక తాటిపైకి వచ్చి, ప్రజాస్వామ్యబద్ధంగా మనమందరం కలిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదాసి కురువ మదారి కురువ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రంగన్న , సుంకన్న , నాగరాజు గౌడ్ , తదితర పెద్దలు పాల్గొనడం జరిగింది

# గుత్తేదార్లు నాణ్యతను పాటించాలి.

## ఎమ్మెల్యే పార్థసారథి



ఆదోని : : గుత్తేదారులు నాణ్యతను పాటించాలని ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు. సోమవారం ఆదోని రైల్వే స్టేషన్ పరిధిలోని జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ రైల్వే ప్రమాదాలను లో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం రాకుకు ఇరువైపులా ప్రహరీ గోడ ఏర్పాటు చేస్తుందని ప్రమాదాలను అరికట్టేందుకు ఆదోనిలో కూడా ఇలాంటి పనులు అధికారులతో కలిసి చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి అన్నారు. ముఖ్య ఉద్దేశం అకారణంగా పశువులు ప్రమాదాలకు గురికావడం ప్రమాదాల కట్టడికి ప్రహరీ గోడలు ఏర్పాటు చేయడం జరిగిందను తెలియజేశారు.




## నందవరం పోలీసు స్టేషన్ ను, నాగల దిన్నె చెక్ పోస్టును తనిఖీ - జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





కర్నూలు : : నందవరం పోలీసు స్టేషన్ ను, నాగల దిన్నె చెక్ పోస్టును కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. గురుజాల గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం ను దర్శించుకున్నారు. పోలీసులకు తగిన సూచనలు చేశారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలని, నేర నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన చేయాలన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ సిఐ మధుసుధన్ రావు, నందవరం ఎస్సై కేశవ ఉన్నారు.

## ఎస్ ఎస్ బాబాకు జ్యోతిష్య జ్ఞాన రత్న అవార్డ్






కర్నూలు : : హైదరాబాద్ నగరంలో జరిగిన విశ్వజ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన 16వ వైదిక జ్యోతిష్య సదస్సులో, నాకు "జ్యోతిష్య జ్ఞాన రత్న" అనే గౌరవ బిరుదు ప్రదానం చేయడం నాకు గర్వకారణంగా ఉంది.ఇంత గొప్ప గౌరవాన్ని అందించడానికి కారణమైన విశ్వజ్యోతి సంస్థకు, అలాగే మద్దతు ఇచ్చిన నా కుటుంబానికి, గురువులకు, మరియు నా జ్యోతిష్య విద్యార్థులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.రెండు దశాబ్దాలుగా నా జీవితం జ్యోతిష్య సేవకు అంకితం చేశాను. అనేక మందికి జాతక విశ్లేషణ, దోష పరిహారాలు, మరియు శాస్త్రాధారిత మార్గదర్శనాన్ని అందిస్తూ వచ్చాననీ చెప్పారు.ఈ నిస్వార్థ సేవను గుర్తించి, నాకు "జ్యోతిష్య జ్ఞాన రత్న పురస్కారం"ను అందజేయడం గర్వకారనన్నారు ఇది నా మార్గంలో మళ్లీ ఒక ప్రేరణగా నిలుస్తుంది. ఈ ప్రయాణంలో నా మీద విశ్వాసం ఉంచిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదలు తెలిజేశారు.

## పాత వాటర్‌లాగింగ్ సమస్య యొక్క సమస్యను పరిష్కరము



కాన్పూర్ : కౌన్సిలర్ యోగెంద్ర శర్మ సంవత్సరాల పాత వాటర్‌లాగింగ్ సమస్య యొక్క సమస్యను పరిష్కరించారు నౌబాస్టా వెస్ట్ వార్డ్ 65 లో, మునుపటి సంవత్సరాలుగా నిరంతర వాటర్‌లాగింగ్ సమస్యను అధిగమించడానికి ఈ రోజు ఒక ముఖ్యమైన చర్య తీసుకోబడింది. వార్డ్ కౌన్సిలర్ యోగెంద్ర శర్మ ప్రజా ఉపశమనం కోసం డామోదర్ నగర్ యొక్క సౌత్ గార్డెన్ నుండి డొమోదర్ నాగర్ నుండి సిటీ ట్రాక్స్ వరకు కాలువ మరియు రహదారి నిర్మాణ పనుల భూమిని ఆరాధించారు. భూమీ పూజన్ వేడుకలో, విధాన సభ సభ్యుడు మహేష్ త్రివేడి సహాయంతో పనుల వేగంతో పెరుగుదల హైలైట్ చేయబడింది. ముఖ్యంగా ఎమ్మెల్యే కుమారుడు షుభామ్ త్రివేది కౌన్సిలర్ యోగెంద్ర శర్మ, బిజెపి మండల అధ్యక్షుడు ఆనంద్ సింగ్ పరిహార్ బిట్టును సంయుక్తంగా పూజించారు. ఈ కార్యక్రమంలో, కౌన్సిలర్ యోగెంద్ర శర్మ ప్రాంతీయ మహిళలు మరియు తల్లులను కలుసుకున్నారు మరియు వారి రోజువారీ సమస్యలను విన్నారు మరియు స్థానిక సమస్యలపై వారి అభిప్రాయాన్ని పొందే అవకాశం కూడా వచ్చింది. కౌన్సిలర్ చొరవ కారణంగా సంవత్సర -సమస్య త్వరలో పరిష్కరించబడుతుందని, మనమందరం చాలా సంతోషంగా ఉన్నామని స్థానిక నివాసి అమిత్ ఈ సందర్భంగా చెప్పారు. అజయ్ షుక్లా, అనూప్ షుక్లా, డీప్ నారాయణ్, అమిత్ తివారీ, వికాస్ బజ్‌పాయ్, రాజు గుప్తా, రాజేష్ షుక్లా, సునీల్ జా, విజయ్ అగ్నిహొత్రి చక్రవర్తి సంజయ్ ధురాంజయ్ అగ్నిహొత్రి వద్ద చాలా మంది ప్రాంతీయ పౌరులు, రాజు గుప్తా, రాజేష్ షుక్లా, సునీల్ జా, విజయ్ అగ్నిహొత్రి చక్రవర్తి కాలం.

## మా భూమిని, మా పేరుపై మార్చండి.

### ప్రజా సమస్యలు పరిష్కార వేదిక నందు ఆన్లైన్ ద్వారా వినతి నమోదు.



వరదయ్యపాలెం, : సెటిల్మెంట్ రిజిస్ట్రేషన్ చేసిన నేలను కళాతురు రెవిన్యూ లో 701- పురా విస్తీర్ణం 8.66 ఎకరాల్లో 3 ఎకరాలు విస్తీరణం ను వేరే వారిమీద ఎంటర్ చేయడం జరిగిందని,అది తమ నేల అంటూ . తమ పేరు పైకి మార్చాలని చావాలి లింగమనాయుడు పల్లి, వీరాస్వామి నగర్ కు చెందిన రైతులు జె మునికృష్ణయ్య,జె సుందరం అను అన్నదమ్ములు తెలిపారు.వారి విస్తీర్ణం ను ఇతని మీదకు ఎక్కించడం జరిగిందని,దీన్ని సరిచేయమని, గత మూడు సంవత్సరాలనుండి తిరుగుతున్నారు.ఇప్పుడు మరల కార్యాలయం వద్దకు వస్తే పట్టించుకోవడం లేదని రైతు వాపోయారు.అధికారులు మారుతున్నారే తప్ప పని జరగడం లేదని ఆవేదన చెప్పారు.రెండు సార్లు ముటేషన్ కట్టడం జరిగిందని,ఐనా ఫలితం లేదు అని భాదను వ్యక్తంచేశారు.ప్రభుత్వ అధికారులు రైతులను కూడా పట్టించుకోవాలి అన్నారు.ఇకనైనా అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి,తగు న్యాయం చేసి మా భూమిని, మా పేరుపై మార్చవలసిందిగా కోరుకుంటున్నామని అన్నారు.ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసినప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు ఆన్లైన్ ద్వారా నమోదు చేయగా టీపీటీ202506167460 నెంబర్ ను ఏపీ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసి రసీదు అందుకున్నామని తెలిపారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...

## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు క్రైమ్ : : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించినారు ... కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 93 ఫిర్యాదులు వచ్చాయి. హైదరాబాద్ లోని ఒక సాఫ్ట్ వేర్ కంపెనీలో నా కుమారుడు జహీర్ భాషా కు ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ. 2 లక్షల 50 వేలు తీసుకొని కర్నూలుకు చెందిన శీలం ధరణి మోసం చేసిందని న్యాయం చేయాలని కర్నూలు, బి.క్యాంపుకు చెందిన ఆశాజహ ఫిర్యాదు చేశారు. నేను డిగ్రీ చదివాను. మాధవరం గ్రామంలోని స్టీల్ ఫ్యాక్టరీ లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఒక వ్యక్తి రూ. 1 లక్ష 50 వేలు తీసుకొని మోసం చేశాడని కోసిగి గ్రామానికి చెందిన పరుశురాముడు ఫిర్యాదు చేశారు. రూ. 2 లక్షల విలువ గల వరి బస్తాలను తీసుకొని డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న కర్నూలు బుధవార పేట కు చెందిన కృష్ణస్వామి పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కర్నూలు, వాసవినగర్ కు చెందిన వెంకటలక్ష్మీ ఫిర్యాదు చేశారు.
జోహారాపురం ఇందిరమ్మ ఇళ్ళల్లో నా ప్లాట్ ను ఆక్రమించుకోవడానికి కొంతమంది వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని కర్నూలుకు చెందిన రంగారెడ్డి ఫిర్యాదు చేశారు. రూ. 86 లక్షలు తీసుకొని కూరగాయల మార్కెట్ యార్డు యుకె రాఘవేంద్ర డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అడిగితే దాడి చేస్తున్నారని ఎమ్మిగనూరు కు చెందిన ఈరప్ప ఫిర్యాదు చేశారు. నేను కోనుగోలు చేసిన 3 సెంట్ల స్థలంలో ఇంటిని నిర్మించుకోకుండా బంకు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నధరణి పోగుల లవ కుమార్ పై చర్యలు తీసుకోవాలని మునగాల గ్రామానికి చెందిన ఆంజనేయులు ఫిర్యాదు చేశారు. మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం క్రింద ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నన్ను రాజీనామా చేసి వెళ్లిపోవాలని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని చిప్పగిరి మండలం, కుందనగుర్తి గ్రామానికి చెందిన ఆనంద్ ఫిర్యాదు చేశారు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, సీఐ లు పాల్గొన్నారు.

# యోగా చేయండి - శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందండి

### టేక్కే మార్కెట్ యార్డు ప్రాంగణంలో

### 5200 మందిచే యోగాభ్యాసనాలు

### రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్




నంద్యాల. : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ యోగ క్రియలను ఆచరించి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పొందాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. సోమవారం నంద్యాల పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డు ప్రాంగణంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ,




మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిధిగా పాల్గొని యోగాసనాలు వేశారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ తదితరులతో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పండుగ వాతావరణంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో దాదాపు 5200 మంది ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ



మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ యోగ చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించడం, ఏకాగ్రతను పెంచడంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంలో సహాయపడుతుందన్నారు. అమరావతి రాజధాని శంకుస్థాపనకు ప్రధానమంత్రి వచ్చిన




సందర్భంలో జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి రావలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని యోగ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. వయసు సహకరించకపోయిన ఆరోగ్యం కోసం తాను ప్రతిరోజు నడకతో పాటు స్కిప్పింగ్ చేసే అలవాటు వుండేదన్నారు. కడుపునిండా తిని యోగా చేస్తే ఏం ప్రయోజనం వుండదని, శ్రద్ధ ఆసక్తిని ఉంటేనే యోగా చేయగలుగుతామన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రతి మనిషి తన జీవన శైలిలో యోగాను నిత్యం అలవరచుకుంటే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెల రోజుల పాటు అన్ని గ్రామ, మండల, పట్టణ ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేసి సంపూర్ణ ఆరోగ్యం,



ప్రశాంతతను అలవర్చుకోవాలన్నారు. జిల్లాలో ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన శ్రీశైలం, మహానంది, బెలుం గుహల ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా దాదాపు 7.6 లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు నమోదు అయ్యారని ఎందుకోసం ప్రతి గ్రామ, వార్డు అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమం చేపట్టేందుకు



పటిష్ట ప్రణాళిక రూపొందించామని కలెక్టర్ తెలిపారు. యోగా చేయడం వల్ల కుటుంబాన్ని కార్యాలయాన్ని సమతుల్యం చేస్తూ ఒత్తిడికి



గురికాకుండా ఉత్సాహంగా పనిచేసేందుకు ఉపకరిస్తుందన్నారు. ప్రస్తుతం చేసిన యోగ ప్రోటోకాల్ ప్రతినిత్యం ఆచరించాలన్న ప్రధాన ఉద్దేశంతోనే ప్రభుత్వం నెలరోజుల పాటు యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని... ఈ మేరకు ఉద్యోగులందరూ నిత్యము



యోగాను ఆచరించి ఆరోగ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పొందాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడానికి సహకరించిన హెల్త్ ఆయుష్ శాఖలను, రామచంద్ర మిషన్ సభ్యులు, యోగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ అందరితో కలిసి యోగా చేయడం వల్ల మానసిక ఉత్తేజితంగా ఉందని.. ప్రతినిత్యం అలవరచుకుంటే శరీరారోగ్యం బాగుంటుందన్నారు. ఈ నెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 5 కోట్ల మందిచే యోగభ్యాసనాలు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున నెల రోజుల పాటు





యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని పలు పర్యాటక ప్రాంతాలైన శ్రీశైలం, మహానంది, బెలూం గుహలలో యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా అహొబిలం, పచ్చర్లలో కూడా యోగ కార్యక్రమాలు చేయాల్సి



ఉందన్నారు. యోగ అనేది మానవ జీవనశైలిలో భాగం చేసుకోవాలన్నారు. జిల్లాలో యోగ పట్ల ఆసక్తి ఉండి నమోదు చేసుకున్న 7.60 లక్షల మందికి 380 మాస్టర్ ట్రైనర్స్, 4900 ట్రైనర్స్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. అంతకుముందు రామచంద్ర మిషన్ యోగా గురువు ఆషా, బృంద సభ్యులు యోగాంధ్ర కార్యక్రమంలో వృక్షాసనము, వక్రాసనము, సేతు బందాసనం, తాడాసనం, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్ధ చక్రాసనం, శలభాసనము, ఉష్టాసనం, పాదహస్తానము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు. అలాగే కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్డిఓ విశ్వనాథ్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోధర, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# తల్లికి వందనంతో ప్రతి ఇంటా సంతోషం

మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు..అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి

క్యాంప్ కార్యాలయంలో ఇవాళ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

33మందికి 45.50లక్షల రూపాయల వరకు సాయం

ఒక్క ఏడాదిలో 130మందికి రూ.1.70కోట్ల సీఎంఆర్ఎఫ్.. ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం : తల్లికి వందనం పథకం అమలుతో ప్రతి ఇంటా సంతోషం కనిపిస్తోందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇవాళ తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 33 మంది లబ్ధిదారులకు 45 లక్షల 50 వేల రూపాయలు చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ కేవలం ఏడాది వ్యవధిలో 130 మందికి కోటి 70 లక్షల రూపాయలు వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సాయం అందించామని తెలిపారు. గత ఐదేళ్లలో ఎప్పుడు ఈ విధంగా సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందించలేదన్నారు. కనీసం 50 లక్షలు అందించిన దాఖలాలు కూడా లేవన్నారు. ప్రస్తుతం తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంట ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ 15వేల రూపాయలు చొప్పున సాయమందుతోందన్నారు. ఏ ఇంట చూసినా ఆనందం కనిపిస్తోందని దగ్గుపాటి అన్నారు. ఇంత డబ్బు వస్తుందని ఊహించలేదని అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని మంత్రి నారా లోకేష్ కి ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు చెబుతున్నారన్నారు. గతంలో అమ్మఒడి పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి డబ్బు ఇస్తామని చెప్పి దారుణంగా మోసం చేశారని విమర్శలు చేశారు. మరోవైపు అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్లు వంటి హామీలు నెరవేర్చమన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డులో చెత్త లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. త్వరలో నడిమి వంక ప్రొటెక్షన్ వాల్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభమవుతాయన్నారు. ప్రతి ఇంటికి ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని అర్బన్ నియోజకవర్గంలో త్వరలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభిస్తామని చెప్పారు. రెండు రోజుల క్రితం ఐదు వేల మంది నిరుద్యోగులతో జాబ్ మేళా నిర్వహించి 1450 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని అర్బన్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. మరో పదేళ్ల పాటు అధికారంలో టిడిపినే ఉంటుందని ఏపీని ప్రపంచంలోనే నెంబర్-1 గా నిలబెడుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు కూటమి ప్రభుత్వం

# పెద్ద పీట వేసింది.. ఎమ్మెల్యే అమిలినేని

ఘనంగా ముగిసిన అమిలినేని మెగా ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్



కళ్యాణదుర్గం :రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా పాఠశాలల్లో విద్యార్థులలో మానసిక ఒత్తిడి తగ్గించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వారంలో ఒక రోజు పూర్తిగా క్రీడలకు కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. నేడు అనంతపురం జిల్లా శెట్టూరు మండలం యాటకల్లు గ్రామంలో గత నెల రోజులుగా మార్కెట్ యార్డు డైరెక్టర్ కుబేర్ యాదవ్ నిర్వహిస్తున్న అమిలినేని సురేంద్ర బాబు మెగా ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా తిప్పు లగాన్ వర్సస్ రామ్ లెవెన్ జట్లు తలపడగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో క్రీడా అభిమానులు పాల్గొన్నారు.. రామ్ లెవెన్ జట్టు విజయం సాధించింది.. విజేత జట్టుకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ట్రోఫీతో పాటు 50 వేల రూపాయల నగదును, రన్నరప్ తిప్పు లగాన్ జట్టుకు ట్రోఫీతో పాటు 30 వేల రూపాయలను అందజేశారు...

# ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ యోగాను అలవరచుకోవాలి

జిల్లా జైల్ సూపరింటెండెంట్ రహమాన్

జిల్లా జైల్ ప్రాంగణంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ



అనంతపురం, : అనంతపురం జిల్లా జైల్ ప్రాంగణం, రెడ్డిపల్లిలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జైల్ సూపరింటెండెంట్ రహమాన్ మాట్లాడుతూ ప్రజలందరి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని యోగా కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టడం జరిగిందని, జిల్లా జైల్ లో ఉన్నవారు అందరూ కూడా తమ ఆరోగ్యం కోసం యోగా చేసుకొని శారీరక, మానసిక ఆరోగ్యం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ మరియు యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి డా.ఈబి.దేవి, జైల్ అధికారులు వసంతకుమార్, నాగరాజ్, హరీష్, చంద్రమోహన్, రవికుమార్, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.లాల్యా నాయక్, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, వివేకానంద యోగ కేంద్రము యోగా గురువు రాజశేఖర్ రెడ్డి, ఈస్సా ఫౌండేషన్ ఆదిత్య, వారి సిబ్బంది, పాల్గొని యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతు జైల్ అధికారులు, సిబ్బంది, ఖైదీలు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమన్నారు. సమాజం లో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని , ప్రజలందరూ యోగా చేయడం వల్ల ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందన్నారు. మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు. అందరూ యోగాను సాధన చేయాలని, యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, జిల్లాలో యోగా కార్యక్రమము విజయవంతంగా జరగడానికి మార్గదర్శనం చేస్తున్న జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ వి.ఐఏఎస్ కి, జైల్ లో జరగడానికి సహకరించిన సూపరింటెండెంట్ కు ధన్యవాదాలు తెలిపారు.

# ధరణి వెంచర్ బాధితుల సమావేశం...




కామారెడ్డి, : ధరణి వెంచర్ బాధితుల సమావేశం సోమవారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కామారెడ్డి ధరణి వెంచర్ లో సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో కామారెడ్డి ధరణి వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన సభ్యులందరూ హాజరైనారు. సభ్యులు మాట్లాడుతూ 2022 మార్చి మరియు రెండు దఫాలలో ఈ ప్లాట్లను మరియు వివిధ దశలలో ఉన్న ఇండ్లను వేలం వేయడం జరిగిందన్నారు. ఈ వెంచర్లో దాదాపు 200 పై చిలుకు ప్లాట్లు అమ్మారని అన్నారు. అప్పటి కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈ వెంచర్ ను అభివృద్ధి చేసే బాధ్యత తనదని, బలవంతంగా ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులకు తెలియజేశారని అన్నారు. కనీస అవసరాలైన నీరు, కరెంటు, రోడ్లు, తదితర సౌకర్యాలు అన్ని ఆరు నెలలు కాలంలో సమకూరుస్తానని హామీ ఇచ్చి, మోసం చేశారని, హామీలు ఇచ్చిన పెద్దమనిషి కనిపించడం లేదనిన్నారు. కానీ ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదు, ధరణి వెంచర్ లో కొన్న సభ్యులు లోన్ల ద్వారా వెంచర్ లో ప్లాట్లు, ఇండ్లు కొనుగోలు చేశారని అన్నారు. లోన్లు కట్టలేక, కనీస అవసరాలు లేని ఇళ్లలో ఉండలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇకనైనా స్పందించి కనీస అవసరాలైన రోడ్లు, కరెంటు, నీరు, తదితర అవసరాలన్నిటిని పూర్తి చేసి, ధరణి వెంచర్లలో ప్లాట్లు, ఇల్లు కొనుగోలు చేసిన సభ్యులకు సరైన న్యాయం చేయాలని, ఇచ్చిన హామీల మేరకు సకల కనీస సౌకర్యాలు కల్పించకుండా మళ్లీ మిగిలి పోయిన ప్లాట్లు ఇళ్లను వేలం వేయాలని చూస్తే ధరణి బాధితులు అడ్డుకుంటారని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్లాట్లు, ఇండ్లు కొన్న సభ్యులు సుమారు 50 మంది పాల్గొన్నారు.

# యోగాతో శారీరక, మానసిక దృఢత్వం

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

రోజూ యోగాతో ఆరోగ్యకరమైన జీవనం సాధ్యం

సీఎం చంద్రబాబును రోల్ మోడల్ గా తీసుకోండి

75 ఏళ్ల వయస్సులోనూ రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు

అలుపెరగని కృషి : మంత్రి సవిత

కియా పరిశ్రమ ఆవరణలో యోగాసనాల నిర్వహణ



పెనుకొండ :యోగాతో శారీరక, మానసిక దృఢత్వం సాధిస్తామని, తద్వారా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోగలుతామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజూ గంట పాటు యోగా చేస్తూ ఆరోగ్యరమైన జీవనం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా పెనుకొండలోని కియా పరిశ్రమ వద్ద సోమవారం ఏర్పాటు చేసిన యోగాసనాల కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రాచీన భారతదేశం అందించిన అమూల్యమైన బహుమతి యోగా అని అన్నారు. యోగాసనాలతో శారీరక, మానసిక దృఢత్వం సాధిస్తామన్నారు. మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోగలుతామన్నారు. యోగా అవశ్యకతను కియా పరిశ్రమ యాజమాన్యం తెలియజేస్తూ... యోగాసనాల కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు.

## అందరికీ సీఎం చంద్రబాబు రోల్ మోడల్

ఎన్ని పనులున్నా 75 ఏళ్ల వయస్సులోనూ సీఎం చంద్రబాబునాయుడు ప్రతి రోజూ యోగా చేస్తారని మంత్రి సవిత వెల్లడించారు. యోగాతో ఆ వయస్సులోనూ యువకుడి మాదిరిగా రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేయగలుగుతున్నారన్నారు. ఆరోగ్యవంతంగా, ఏకాగ్రతతో, విజనరీతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. సీఎం చంద్ర బాబు నాయుడును అందరూ రోల్ మోడల్ తీసుకుని, యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

## విశాఖలో 5 లక్షల మందితో యోగా

ఈనెల 21 న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖలో నిర్వహించడానికి సీఎం చంద్రబాబు అన్ని చర్యలూ తీసుకున్నారని మంత్రి సవిత వెల్లడించారు. ఆ రోజు రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మందితో యోగా నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేశారన్నారు. విశాఖలోని ఆర్.కే బీచ్ వద్ద అయిదు లక్షల మందితో యోగా నిర్వహించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీఎం నరేంద్రమోడి, సీఎం చంద్రబాబు, పలువురు మంత్రులు, అధికారులు పాల్గొనబోతున్నారని తెలిపారు. యోగాంధ్ర -2025 కార్యక్రమంలో భాగంగా మే 21 నుంచి యోగా మాసం నిర్వహిస్తున్నామని, అన్ని నియోజక వర్గాలు, మండల కేంద్రాల్లో యోగాభ్యాసం చేయిస్తున్నారని తెలిపారు. ఈ నెల 21న విశాఖలో జరిగే ప్రపంచ యోగా డే కు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. అనంతరం కియా పరిశ్రమ ఆవరణలో నిర్వహించిన యోగాసనాల కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కియా కంపెనీ సీఈవో కప్ డోంగ్లి, లీగల్ అడ్వైజర్ యాంగ్లీమా, కంపెనీ ప్రతినిధులు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 80 లక్షలతో వడ్డేర్ల సామాజిక వర్గానికి కమ్యూనిటీ భవనం మంజూరు

ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తాం.

జీన్స్ ప్యాక్టరీ ఏర్పాటుకు కంపెనీ ముందుకు వచ్చింది

ఎంపీ పార్థసారథి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



ఓడి చెరువు : వడ్డెర సామాజిక వర్గాన్ని ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం లో ఓడి చెరువు మండలంలో వడ్డెర సామాజిక వర్గానికి 80 లక్షలతో కమ్యూనిటీ భవనం నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు హిందూపురం ఎంపీ పార్థసారథి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఓడి చెరువు మండలంలోని సున్నంపల్లి పంచాయతీలోని సర్వేనెంబర్ 785/1 లో ఉన్న మొత్తం 2.55 ఎకరాల భూమిలో గల ఒక ఎకరా విస్తీర్ణంలో వడ్డెర కమ్యూనిటీ భవనాన్ని నిర్మించడానికి సోమవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎంపీ పార్థసారథి స్థల పరిశీలన చేశారు. ఇవే కాకుండా మండలంలోని ఎం కొత్తపల్లి ,ఓడి చెరువు పొలాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాలను వారు పరిశీలించారు. అనంతరం ఈ సందర్భంగా ఎంపీ పార్థసారథి, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, వడ్డెర సమాజం వర్గాన్ని ఆర్థికంగా చేయుతనిచ్చే విధంగా ఒక కమ్యూనిటీ భవనాన్ని నిర్మించి ఆ సామాజిక వర్గాన్ని అన్ని విధాలుగా ఆర్థికంగా బలోపేతం చేస్తామన్నారు. ఆ సామాజికవర్గంలో ఒక కమిటీ వేసి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఆ సామాజిక వర్గంలో చదువుకొనే విద్యార్థులను అత్యంత ప్రతిభా వంతులను గుర్తించి వారిని అదుకొనే విధంగా ఒక కమిటీ వేసి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తాం

ఓడి చెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తామని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ భూములపై స్థానిక రెవిన్యూ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పాత్రికేయుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ,మండలంలోని ఎంకొత్తపల్లి , ఓడి చెరువు ,వెంకటాపురం, సున్నం పల్లి , అల్లాపల్లి గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఉన్నాయని వివరాలు వెల్లడించారు. ఎం కొత్తపల్లిలో సర్వేనెంబర్ 216లో 1.85 సెంట్లు, సర్వేనెంబర్ 219 లో 1.39 సెంట్లు,, ఇనగలూరు పంచాయతీలో సర్వేనెంబర్ 380 లో 4.55 ఎకరాలు,సర్వే నెంబర్ 360 లో 3.06 ఎకరాలు, వెంకటాపురం పంచాయతీ లో సర్వే నెంబర్.11 లో 3.60 ఎకరాలు, ఓడి చెరువు పంచాయతీలో సర్వే నెంబర్ 50 లో మరియు 388/1 లో 1.14 ఎకరాల గ్రామ కంఠం భూమి, అల్లాపల్లి పంచాయతీలో సర్వేనెంబర్ 830 లో 2.23 ఎకరాలు భూమి ప్రభుత్వ భూమి ఉందని వెల్లడించారు. ఈ ప్రభుత్వ భూముల్లో ప్రభుత్వ భవనాలు ఆర్ అండ్ బి బంగ్లా లేదా ఫైర్ ఆఫీస్, ఇతర ప్రభుత్వ భవనాలు నిర్మాణం కోసం ఉపయోగిస్తామన్నారు . అంతేకాకుండా ప్రజా ఉపయోగకరమైన వాటికి సంబంధించిన వాటికి ఈ భూములు ఉపయోగిస్తామని తెలిపారు. అదేవిధంగా మండలంలోని ఓడి చెరువు పంచాయతీలోని ఆతోటపల్లి వద్ద గత ప్రభుత్వంలో 14 ఎకరాల్లో మంజూరైన జగనన్న కాలనీలో కేవలం 35 మంది మాత్రమే ప్రభుత్వ ఇల్లు నిర్మించుకున్నారని మిగిలినవన్నీ ఖాళీగా ఉన్నాయని వాటిని రద్దుచేసి కొత్తగా మూడు సెంట్లతో అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలతో పాటు ఇల్లు మంజూరు చేస్తామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా ఓడి చెరువు పంచాయతీలోని వేమారెడ్డి పల్లి వద్ద సర్వే నెంబర్ 360 లో 3.06 ఎకరాల్లో 1ఎకరాలో పరిశ్రమ ఏర్పాటుకు మరో 60 సెంట్లు సోలార్ ఏర్పాటుకు భూమిని కేటాయించినట్లు మండల తహసిల్దార్ ఆనందాచారి మాజీ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు .మండలంలో మిగిలి ఉన్న ప్రభుత్వ భూముల్లో జీన్స్ పరిశ్రమ ఏర్పాటుకు కొన్ని కంపెనీలు ముందుకు వస్తున్నాయని వాటికోసం అవసరమయ్యే భూమిని ఈ ప్రాంతంలో కేటాయిస్తామని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. ఇంకా అర్హులైన పేదలకు పాత్రికేయులకు ఆకుతోటపల్లి వద్ద మిగిలి ఉన్న ఎన్టీఆర్ గృహ నిర్మాణ కాలనీలో ఇంటి స్థలాలతోపాటు ఇండ్లు మంజూరు చేసి ప్రభుత్వం ద్వారా నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

ఓడి చెరువు మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గుండె పోటుతో మృతి చెందిన టిడిపి కార్యకర్త రహంతుల్లా (65) కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్థానిక కూటమి పార్టీల నాయకులతో కలిసి పరామర్శించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చి కొంత ఆర్థిక సహాయం అందించారు.. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బీసీ కాలనీలో డయాలసిస్ జబ్బుతో బాధపడుతున్న రామాంజనేయులు కుటుంబాన్ని పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రామాంజనేయులు సతీమణి జ్యోతికి ధైర్యం చెప్పి అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ మంత్రి హామీ ఇచ్చారు. మాజీ మంత్రితో పాటు ఓడి చెరువు మండల కన్వీనర్ జయచంద్ర మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి కూటమి పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల మహబూబ్ బాషా, అంజనప్ప , బోరు రమణ ,పీట్ల సుధాకర్, ఎంపీటీసీ శ్రీనివాసులు , సర్పంచ్ శంకర్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ఎల్ఐసి నర్సింహులు, శివారెడ్డి , నిజాం , వల్లపు సోమశేఖర్, శీను నాయక్, జౌళి బాబా, కంచి సురేష్, ఓబుల్ రెడ్డి కూటమి పార్టీల కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేయాలి

బదిలీ అయిన అధికారులు వెంటనే

వారివారి స్థానాలకు వెళ్లి విధుల్లో చేరాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

యాడికి మండల కేంద్రంలోని టిటిడి కల్యాణ మండపంలో

నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల

నుంచి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్

కుమార్.వి, ఐ.ఏ.ఎస్, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి..



యాడికి, : యాడికి మండల కేంద్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, రామ్మోహన్, గుంతకల్లు ఆర్డీవో ఏబివిఎస్ శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 461 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బదిలీ అయిన జిల్లా అధికారులు, ఇతర అధికారులు వెంటనే వారి స్థానాలకు వెళ్లి జాయిన్ కావాలన్నారు. సచివాలయ సిబ్బంది బదిలీల గైడ్లైన్స్ కూడా రావడం జరిగిందన్నారు. ఒక జిల్లా అధికారి సొంత జిల్లాలో ఉండకూడదని, వీఆర్వో, జూనియర్ అసిస్టెంట్, గ్రామస్థాయి అధికారి తన సొంత గ్రామంలో ఉండరాదని, సచివాలయ సిబ్బందికి తన సొంత మండలంలో ఉండరాదని ఆదేశాలు వచ్చాయన్నారు. సీనియర్ అసిస్టెంట్లు తమ సొంత మండలాల్లో ఉండరాదని, ఫస్ట్ లెవెల్ గెజిటెడ్ ఆఫీసర్, డిప్యూటీ తహసీల్దార్, గ్రీనింక్ వాడే అధికారులు, గెజిటెడ్ అధికారుల సంతకాలు, సర్టిఫికెట్లు ఇచ్చేవారు తమ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉండరాదని, సెకండ్ లెవెల్ గెజిటెడ్ అధికారులు వారి సొంత రెవెన్యూ డివిజన్లలో ఉండరాదన్నారు. జిల్లా అధికారి వారి సొంత జిల్లాలో ఉండకుండా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, దాని ప్రకారం చేయడం జరిగిందని, ఇందులో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని సరిచేసి పరిష్కరిస్తామన్నారు. బదిలీ అయిన వారు వెంటనే వారి స్థానాలకు వెళ్లి జాయిన్ కావాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎంతో చిత్తశుద్ధి చూపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందన్నారు. ఖచ్చితంగా జిల్లాలో జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఇతర అధికారులు ఎలా పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కారం చేస్తున్నారు అనేది చూస్తున్నారని, ఇప్పటివరకు అధికారులకు అన్ని విధాల శిక్షణ, నిబంధనలు ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు నమూనా ధ్రువీకరణలు




(శాంపుల్ వెరిఫికేషన్స్) ఉంటాయన్నారు. యాదృచ్ఛికంగా ఒక మండలాన్ని తీసుకుంటామని, అక్కడ తనిఖీలు చేస్తామన్నారు. గత రెండు మూడు వారాల్లో రెవెన్యూ శాఖలో ధ్రువీకరణలు చేశామని, ఇప్పుడు జిల్లా అధికారుల పరిధిలో పరిశీలనలు ఉంటాయన్నారు. వివిధ శాఖల పరిధిలో తాము తనిఖీలు చేయాలనుకుంటున్నామని, పెన్షన్లకు సంబంధించి సచివాలయ సిబ్బంది ఆలోచించి, విశ్లేషించి సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. జిల్లా అధికారులు ఈ విషయమై అవగాహనతో ఉండాలని, యాదృచ్ఛికంగా ఒక రోజు ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ అర్జీదారులకు ఫోన్ చేసి మాట్లాడడం జరుగుతుందని, పిజిఆర్ఎస్ పోర్టల్ లో మీరు ఇచ్చిన ఎండార్స్మెంట్ ని స్టడీ చేసి మీకు ఫోన్ చేసే ముందు అర్జీదారుడితో మాట్లాడతామని, అధికారులు అర్జీలను శ్రద్ధతో, నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను ఎలా పరిష్కరించాలనే విషయమై క్షేత్రస్థాయి అధికారులకు సరైన అవగాహన ఉండాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రామసుబ్బయ్య, డిపిఓ నాగరాజు నాయుడు, డ్వామా పిడి సలిం భాష, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, హౌసింగ్ పిడి శైలజ, డిఎల్డిఓ విజయలక్ష్మి, సర్వే ఏడి రూప్ల నాయక్, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డివిఈవో వెంకటరమణనాయక్, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిఆర్డీఏ పిడి శైలజ, డిసిఓ అరుణకుమారి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా రిజిస్టర్ భార్గవ్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, బ్రాహులి.. ప్రాచీన ద్రవిడ భాష ఏది?



గతవారం నటుడు కమల్ హాసన్ తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందని ప్రకటించి ఒక పెద్ద వివాదానికి తెరదీశారు. ఏ భాష ప్రాచీనమైనది? అన్న ప్రశ్న 20వ శతాబ్దపు మధ్యనాటి నుంచి ఈ గడ్డపై రాజకీయంగా వేడి పుట్టిస్తూనే ఉన్నది. ఈ జాతీయత ఆగ్రహావేశాల అడుగున పురావృక్షశాస్త్రవేత్తలు, భాషా చరిత్రకారులు, పురావస్తు శాస్త్రవేత్తలు కనిపెట్టిన అబ్బురపరిచే విషయాలు ఎన్నో దాగున్నాయి. అంతరించిపోయిన గంగా మైదానపు 'లాంగ్వేజ్ ఎక్స్' నుంచి ఆగ్నేయాసియా భాషల మూలాలు, మూల ద్రవిడ భాషీయుల ప్రాదేశికత వరకు లోతుగా తరచి చూస్తే చరిత్ర పూర్వ భారతీయ భాషలు ఇప్పటిలాగే ఎంతో వైవిధ్యంతో కూడుకొని ఉన్నట్టు స్పష్టమైపోతుంది. అసలు ద్రవిడ భాషలు ఎక్కడి నుంచి వచ్చాయి? ఈ రోజుల్లో ద్రవిడియన్ లేదా ద్రవిడ అనే మాటను భారతదేశంలోని దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించి ఉపయోగిస్తున్నారు. ఇది జాతీయత, సంస్కృతి, రాజకీయాలతో ముడిపడి ఉంది. కానీ, నేను ఇక్కడ భాషాపరమైన అర్థంలో మాత్రమే దీన్ని ఉపయోగిస్తున్నాను. ద్రవిడియన్ భాషలపై భద్రిరాజు కృష్ణమూర్తి రాసిన 'ద్రవిడియన్ లాంగ్వేజెస్' (2003) ప్రకారం భారతదేశపు దక్షిణాగ్రం నుంచి మధ్య భారతం వరకు ఈ భాషలను మాట్లాడుతారు. ఒకే ఒక ఉలిపికట్టె ద్రవిడభాష.. బ్రాహుయి ప్రస్తుత పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ పశ్చిమ ప్రాంతంలో ఉంది. పురామానవ శాస్త్రవేత్త, చరిత్రకారుడు థామస్ ట్రావుట్మన్ 'ద్రవిడియన్ కిన్‌షిప్' (1981) పుస్తకంలో మహారాష్ట్రలోని అనేక స్థలనామాల్లో ద్రవిడియన్ పదాలు అంతర్లీనంగా ఉన్నాయని, అంతేకాకుండా ద్ర విడియన్ సాంస్కృతిక ఆచారాలు.. మేనరికపు పెండ్లిళ్ల వంటివి కూడా అక్కడ విస్తారంగా ఉ న్నాయని రాశారు. ఆ మాటకు వస్తే సింధ్, గుజరాత్ ప్రాంతాల్లో కూడా ఈ ప్రభావాలున్నాయని ఆయన చెప్పారు. ద్రవిడ భాషలు మాట్లాడేవారు భారత్‌లో అత్యంత విస్తారంగా ఉన్నారని దీన్ని బట్టి మనకు అర్థమవుతున్నది. ఈ సువిశాలమైన భౌగోళిక విస్తృతిని గమనిస్తే 'అసలైన' ద్రవిడ భాషీయులు ఎవరు? వారు ఎలా విస్తరించారు? ఎందుకు విస్తరించారు? అనే ప్రశ్న సహజంగానే ముందుకొస్తుంది. అన్ని ద్రవిడ భాషల తొలినాళ్ల సామ్యాలను పరిశీలిస్తే మనం నేటి భాషలన్నిటి ఆవిర్భావానికి మూలమైన ఒక ఆది-ద్రవిడియన్ భాషను ఊహించుకోవచ్చు. అప్పటివాళ్లు చూసిన మొక్కలు ఏవో, జంతువులు ఏవో, వారు బతికిన వాతావరణ పరిస్థితులు ఎలాంటివో, వారి రాజకీయాలేమిటో, వారి ఇండ్లు ఎలా ఉండేవో అంచనా వేసుకోవచ్చు. ఆ తర్వాత ఉపఖండ పర్యావరణం, పురావస్తు తవ్వకాల్లో వెలుగుచూసిన విషయాలను బేరీజు వేసుకొని పోలికలు చూసుకోవచ్చు. సుప్రసిద్ధ భాషాశాస్త్రవేత్త ఫ్రాంక్లిన్ సి సౌత్‌వర్త్ తన 'ప్రొటో ద్రవిడియన్ అగ్రికల్చర్' (2005) అనే పరిశోధన పత్రంలో కనిపించకుండాపోయిన పాతకాలపు ప్రపంచాన్ని శ్రమకోర్చి పునర్నిర్మించారు. మూలద్రవిడ భాష మాట్లాడేవారు రాజును ఉద్దేశించిన పదాన్నే మట్టి గుడిసెకు, మొత్తంగా ఊరికీ వాడేవాళ్లు. అంటే చిన్నచిన్న గూడేలు ఉండటం, అందులో దగ్గరి బంధువులు నివసించడం అందుకు కారణం కావచ్చు. వారికి ఎన్నో వ్యవసాయ, వేట పనిముట్ల గురించి, అనేక అడవి జంతువుల గురించిన జ్ఞానం ఉండేది. క్రీ.పూ. 3వ సహస్రాబ్దిలో సింధునది లోయలో హరప్పా నాగరికత వెల్లివిరుస్తున్న రోజుల్లో మూల ద్రవిడులకు అనేక పంటల గురించి, ముఖ్యంగా జొన్నలు, కొర్రలు, పప్పు ధాన్యాల వంటి అనేక పంటల గురించి బాగా తెలుసు. పశువుల కొట్టాలు, గొర్రెలు, మేకల పెంపకం గురించిన ప్రత్యేకమైన పదాలు వారు ఉపయోగించేవారు. ఇక చివరగా ప్రాచీన వృక్షశాస్త్రవేత్త డోరియన్ క్యూ ఫుల్లర్ తన 'నాన్ హ్యూమన్ జెనెటిక్స్: అగ్రికల్చరల్ ఆరిజిన్స్ అండ్ హిస్టారికల్ లింగ్విస్టిక్స్ ఇన్ సౌత్ ఏషియా' (2007)లో మూల ద్రవిడభాషలు పొడినేలల్లో, చిట్టడవుల మధ్య ఎక్కువకాలం నివసించిన సమాజాల నుంచి వచ్చాయని చెప్పారు. ఈ వర్గీకరణలన్నిటికీ చక్కగా సరిపోయే ప్రాంతం ఒకటి ఉంది. ఆధునిక ద్రవిడ భాషా కుటుంబాలు ఉత్తరాది, మధ్య భారతం, దక్షిణ మధ్య భారతం, దక్షిణాది.. ఒకదానితో ఒకటి కలగాపులగం అయిపోయిన ప్రాంతం అది. బహుశా ఇప్పటి భాషలన్నిటి ఆవిర్భావానికి అదే మూలస్థానమై ఉంటుందని దక్షిణాది నవీన శిలాయుగ దశకు చెందిన పురాతత్వ ప్రదేశాల్లో చిన్నచిన్న మట్టి ఇండ్లు, అటవీ, పెంపుడు జంతువులు, పంటల అవశేషాలపై విస్తారంగా జరిగిన పురాతత్వ పరిశోధనల ద్వారా తెలుస్తున్నది. సౌత్‌వర్త్ మూల ద్రవిడ భాషలో మొక్కలకు సంబంధించి సూచించిన పదజాలం దక్షిణాది నవీన శిలాయుగ పురావస్తు ప్రదేశాల్లో వినిపించే మాటలతో 73 శాతం సరిపోతున్నది. ప్రస్తుతం దక్షిణ భారత భాషా జాతీయవాద ఘర్షణలు, ఉద్రిక్తతలు జరుగుతున్న ప్రాంతానికి ఇది ఎంతో దూరంలో ఉండటం గమనార్హం. అవి దక్షిణ కర్ణాటక లేదా తమిళనాడు నుంచో రాలేదు. మూల ద్రవిడ భాషలు అభివృద్ధి చెందాయని చెప్పే ప్రాంతం ప్రస్తుత ఉత్తర కర్ణాటక, ఏపీ పరిధిలోకి వచ్చే కృష్ణా-గోదావరి లోయలో ఉండటం విశేషం. అంటే ఒక విషయం ఇక్కడ స్పష్టం చేయాలి. పైన చెప్పిన విషయాల అర్థం అన్ని ద్రవిడ భాషలు కృష్ణా-గోదావరి లోయలోంచి పుట్టుకు వచ్చాయని కాదు. నిజానికి ఎవరు, ఎక్కడి నుంచి వచ్చారు? ఎవరి మూలాలు ఎక్కడున్నాయి? అనేది చాలా క్లిష్టమైన ప్రశ్న. తూర్పు ఆఫ్రికా నుంచి ఆధునిక మానవుడు వచ్చాడనేది మాత్రమే నికరమైన సత్యం. నిజానికి మూలద్రవిడ భాషలోనూ ప్రస్తుతం ఆగ్నేయాసియా యాసలో ఎక్కువగా మాట్లాడే ఆస్ట్రో-ఏషియాటిక్ భాషా కుటుంబానికి చెందిన, భారత్‌లో వాటి ప్రతినిధులైన ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లోని 'ముండా' భాషలకు చెందిన కొన్ని పదాలుండేవి. తొలి దశ ద్రవిడులు సైతం కృష్ణా-గోదావరి లోయకు వేరే ఎక్కడి నుంచో, దారిలో ఇతర భాషల పదాలు గ్రహిస్తూ, వలస వచ్చారని ఇది సూచిస్తున్నది. కొన్ని జన్యుపరమైన, భాషా పరమైన సిద్ధాంతాలు ద్రవిడియన్ భాషలు ఇరాన్ పీఠభూమి నుంచి, హరప్పా నాగరికత నుంచి వచ్చాయని సూచిస్తాయి. కానీ, అది ప్రస్తుతం చర్చనీయాంశం కాదు. ఆసక్తికరమైన విషయం ఏమంటే.. మూల ద్రవిడభాష దక్షిణాది నవీన శిలా యుగపు తవ్వకాలకు అచ్చుగుద్దినట్టు సరిపోయేదేమీ కాదు. దక్షిణాది నవీన శిలాయుగపు మనుషులు కుండల్లో ఖననం చేసే ఆచారాన్ని పాటించేవారు. అయితే మూల ద్రవిడంలో ఆ ఖననానికి సంబంధించిన పదజాలం లేదు. అదేవిధంగా హరప్పా నాగరికతకు సంబంధించిన అంశాలతోనూ అవి సరిపోవు. హరప్పా నగరాలను చూస్తే వారికి ఇంజినీరింగ్, జామెట్రీకి సంబంధించి బోలెడు పదజాలం ఉండవచ్చని అనిపిస్తుంది. కానీ, మూల ద్రవిడంలో అలాంటి పదాలేవీ లేవు. మూల ద్రవిడంలో 'ఖడ్గమృగం' అనేదానికి సమాన పదం లేదు. హరప్పా ముద్రలపై ఈ ప్రాణి తరచుగా కనిపించడం తెలిసిందే. అంటే ద్రవిడియన్ మాట్లాడేవాళ్లు హరప్పా నగరాల్లో లేరని దీన్నిబట్టి చెప్పడానికి వీల్లేదు. అంతటి విస్తృతమైన నాగరికతలో బహుళ భాషలు ఉండే అవకాశం ఉంది. అంటే ఇప్పుడు అంతరించిపోయిన ద్రవిడ కుటుంబానికి చెందిన ఓ భాష అక్కడ ఉపయోగించి ఉంటారు. తర్వాత కాలంలో మూల ద్రవిడం నుంచి విడిగా అది పరిణామం చెంది ఉంటుంది. మూల ద్రవిడ భాషలో పంటలకు సంబంధించి, ముఖ్యంగా గోధుమ గురించిన పదాలున్నాయి. వీటి మూలాలు హరప్పాలో ఉండవచ్చు. అంటే వ్యవసాయపరమైన ఇచ్చిపుచ్చుకోవడాలను ఇది సూచిస్తున్నది. నిజమైన ద్రవిడ మాతృభూమి ఏది? అనేది ఇప్పటికీ అస్పష్టమే. క్రీస్తుపూర్వం మూడవ సహస్రాబ్దిలో మూల ద్రవిడం మాట్లాడేవారు దక్షిణ భారత ద్వీపకల్పంలో వ్యవసాయం చేసేవారు. క్రీస్తుపూర్వం 11వ శతాబ్ది ప్రాంతంలో వారి జనాభా ఒక్కసారిగా పెరగడంతో భారత ఉపఖండమంతటా తెరలు తెరలుగా వారు వ్యాపించారు. స్థూలంగా చెప్పాలంటే, చిరుధాన్యాలు, పప్పులు, దుంపల పొడినేలల సేద్యం అనేది మూల ద్రవిడ వ్యవసాయ విధానాలుగా ఉండేవి. క్రీస్తుపూర్వం మొదటి సహస్రాబ్దిలో పత్తి, చెరకు వంటి వాణిజ్య పంటలతో పాటు ఆరుతడి వరి సేద్యం కూడా వచ్చిచేరింది. ఏతావాతా వరి అనేది కీలక స్థానంలోకి వచ్చి చేరింది. శతాబ్దాల క్రమంలో ద్రవిడ భాషీయులు జంతువులు, పంటలకు సంబంధించిన మాటలను ఉత్తర భారతదేశం మాత్రమే కాకుండా ఆగ్నేయాసియా భాషల నుంచి కూడా ఇచ్చిపుచ్చుకున్నారు. అందులో ఒక శాఖ దక్షిణాభిముఖంగా వెళ్లి దక్షిణాది ద్రవిడ భాషల అభివృద్ధికి దోహదం చేసి ఉంటుంది. కొన్ని బృందాలు నీలగిరి కొండల్లోకి పాకాయి. దీంతో ఇరుళ, తోడా వంటి భాషలు ఆవిర్భవించాయి. కోస్తా మైదాన ప్రాంతాల్లో కన్నడ, తమిళ, మలయాళ భాషలు ఆవిర్భవించాయి. ఇప్పుడు తమిళంగా పరివర్తన చెందిన భాష సుమారు క్రీస్తుపూర్వం 600 నాటికి ప్రత్యేక శాఖగా అభివృద్ధి చెంది ఉంటుందని కృష్ణమూర్తి 'ద్రవిడ భాషలు' గ్రంథంలో రాశారు. మూడు శతాబ్దాల తర్వాత అది పాత తమిళంగా అభివృద్ధి చెందింది. మొట్టమొదటిసారిగా వర్ణమాల కలిగిన, రాయదగ్గ భాషగా పరివర్తనం చెందింది. పాత తమిళం అనేక యాసలతో కూడి ఉండేది. కాలక్రమంలో అది మధ్య తమిళం, ఆధునిక తమిళంగా రూపుదిద్దుకుంది. క్రీస్తుపూర్వం 800-1200 మధ్యకాలంలో కొన్ని తమిళ యాసలు కలిసి మలయాళ శాఖగా మారిపోయాయి. కన్నడ భాష మూలం తమిళంలో లేదని మనం నమ్మకంగా చెప్పవచ్చు. కన్నడ అనేది ఇక్కడ నీలగిరుల నుంచి పాత తమిళం దాకా సంబంధం ఉన్న దక్షిణ ద్రవిడ భాష. అయితే దాని మూలరూపాలు మనకు ఇప్పుడు కనిపించకుండాపోయాయి. దురదృష్టవశాత్తు అతి ప్రాచీన కన్నడ లిపి అనేది 450 క్రీస్తు శకం నాటిది మాత్రమే లభిస్తున్నది. దీంతో అంతకు మునుపటి శతాబ్దాల్లో ఈ భాష ఎలా పరిణామం చెందిందనేది మనకు తెలియరావడం లేదు. తర్వాత కాలంలోనూ కన్నడలో అనేక ప్రాంతీయ యాసలు పుట్టుకువచ్చి అవి పాత కన్నడం, మధ్య కన్నడం, నవీన కన్నడంగా పరిణామం చెందాయి. ఉత్తర కర్ణాటకలో కన్నడ యాసల్లో మరాఠీ వంటి ఎన్నో ఆర్యన్ భాషల నుంచి వచ్చిచేరిన పదాలూ కనిపిస్తాయి. అందులోనూ ద్రవిడ అంతర్లీన లక్షణాలు కలిగిన పదాలే అధికం. ఈ భాషాపరమైన అరువులు, పరిణామాలు, వలసలు, మార్పిడులు అనే సంక్లిష్ట మిశ్రమాలే భారతీయుల కథగా, ఆ మాటకు వస్తే యావత్తు మానవాళి గాథగా అంతకంతకూ మనకు స్పష్టమవుతున్నది. రుగ్వేద సంస్కృతం మరో ఉదాహరణ. క్రీస్తుపూర్వం 1500 నాటికే తొలినాళ్ల ఇండో-ఆర్యన్ భాషలు పంజాబ్ ప్రాంతంలోని అంతరించిపోయిన ఆస్ట్రో-ఏషియాటిక్ భాషల నుంచి గణనీయ స్థాయిలో పదాలను సంతరించుకున్నాయని భాషా శాస్త్రవేత్త, వేదపండితుడైన ప్రొఫెసర్ మైకేల్ విట్జెల్ 'సబ్‌స్ట్రేట్ లాంగ్వేజెస్ ఇన్ ఓల్డ్ ఇండో-ఆర్యన్' అనే పుస్తకంలో (1999)లో రాశారు. అందులో ఊహాత్మకమైన సింధ్ ప్రాంతపు హరప్పా భాష 'మెలుహాన్', గంగా మైదానాల్లోని నవీన శిలాయుగపు రైతులు మాట్లాడిన 'లాంగ్వేజ్ ఎక్స్' అనే మరో భాష ఉన్నాయి. కొన్ని శతాబ్దాల తర్వాత క్రీస్తుపూర్వం 800 నాటికి వేదాల్లో ద్రవిడ పదాలు కనిపించడం మొదలైంది. ప్రస్తుతం అంతరించిపోయిన ఉత్తర ద్రవిడ భాషలు బహుశా అందుకు కారణం కావచ్చు. పైన వివరించినట్టుగా తమిళ సాహిత్యం, లిఖిత భాష క్రీస్తుపూర్వం 300 నుంచి మనకు కనిపిస్తున్నది. తొట్టతొలి తమిళ సాహిత్యం కవుల సమ్మేళనాల్లో రూపొందించిన 'సంగం' కవిత్వం రూపంలో లభిస్తున్నది. 'సంగం' అనే మాటే ఇండో-ఆర్యన్ భాషల నుంచి తీసుకున్నట్టు భాషా శాస్త్రవేత్తల ఏకాభిప్రాయంగా ఉంది. పాత తమిళ కవులకూ వైదిక మతాచారాలు తెలుసుననేదీ స్పష్టమే. ఈలోగా అదే సమయంలో ఉత్తరాదిలో ప్రాకృత సాహిత్యం వికాసం పొందింది. మతంలో, యజ్ఞయాగాదుల్లో సంస్కృతంపై అది పైచెయ్యి సాధించింది. బహుశా ప్రస్తుతం అంతరించిపోయిన ప్రాంతీయ ద్రవిడ భాషలు మాట్లాడేవారు ఉత్తరాది ప్రధాన స్రవంతిలో కలిసిపోవడం వల్ల ప్రాకృతం అభివృద్ధి చెందిందని భద్రిరాజు కృష్ణమూర్తి (ద్రవిడ భాషలు) అభిప్రాయం. ఇక క్రీస్తు శకం 600 నుంచి మొదలయ్యే మధ్యయుగాల్లో కన్నడ, తమిళం సహా దక్షిణాది ప్రధాన ద్రవిడ భాషలు అప్పటికే పునరుజ్జీవనం పొందిన ప్రాచీన భాష సంస్కృతం నుంచి రాజకీయ, వ్యాకరణ, మతపరమైన పదాలను అరువు తీసుకున్నాయి.

# ఓటు చైతన్య ప్రజ్వలనం




పద్యం ప్రాచీనం. ఎన్నికలు ఆధునికం. సాహితీ ప్రవీణుడైన కవి ఏనుగు నరసింహారెడ్డి ఈ రెండింటికీ తన కవితా ప్రతిభతో వారధి కట్టి ప్రజలను చైతన్య శిఖరపు అంచులదాకా నడిపిస్తాడు. ప్రజల భాషలో పద్యాలను సరికొత్తగా మెరిపిస్తాడు. తన తెలంగాణ మట్టితల్లి మాటల నుడికారపు సొంపులతో ప్రజాస్వామ్యానికి మూలాధారమైన ఓటు విలువను బోధపరుస్తాడు.'ఏడుకోలల బాయి' అనే ఎన్నికల శతకంలోకి పాఠకులను దింపి వారి హృదయాల్లో చైతన్య జల్లులను కురిపిస్తాడు. సాధారణంగా కవి కంటి ముందు కదలాడిన దృశ్యం, ఆ కవి అనుభవంలోని ఒక విషయ ప్రభావం పద్యం, కథ, కవిత లేదా ఇతర ఏదైనా సాహితీ రూపకంగా ఆవిర్భవిస్తుంది. అంతటితో ఆగిపోక ఆ సాహితీ రూపకం ప్రభావం సంఘం మీద కూడా పడుతుంది. తద్వారా అజ్ఞానావస్థలో ఉన్న ప్రజానీకంలో జ్ఞానాన్ని ప్రజ్వలిస్తుంది. కవిగా, ప్రజాసేవకుడిగా, అడిషనల్ కలెక్టర్‌గా ఎదిగిన క్రమంలో ఏనుగు నరసింహారెడ్డి తన అనుభవంలోకి వచ్చిన వివిధ అంశాల నుంచి వారిలో పెంపొందిన భావ సముదాయం శక్తివంతమైనది. అది కవి చుట్టూ ఉన్న సమాజానికి ఎంతో శ్రేయోదాయకమైనది. ప్రజా సంక్షేమాన్ని కోరుకుంటూ ప్రజలకు, నాయకులకు సరైన దిశా నిర్దేశం చేస్తూ నూతన సమాజ నిర్మాణానికి మార్గం చూపిందీ 'ఏడుకోలల బాయి' ఎన్నికల శతకం. పారిశ్రామిక విప్లవం, జమీందారీ వ్యవస్థను పెకిలించింది. సమాజాన్ని అనేక విధాలుగా ముందుకు తీసుకువెళ్లింది. రాజులు, జమీందారుల కాలం పోయింది. రాజకీయ అధికారం ప్రజలకు, ప్రజలచే ఎన్నుకోబడిన వారి సొంతమైంది. వ్యవసాయరంగం నుంచి పారిశ్రామికరంగం వైపు మానవ వనరుల ప్రయాణం విస్తృతమైంది. పెట్టుబడిదారీ విధానానికి దారులు తెరుచుకున్నాయి. కాకపోతే ఇక్కడ ప్రజల కోసం ఎన్నుకోబడుతున్న ప్రజా ప్రతినిధులు పలురకాల పార్టీలకు చెంది ఉండటం ఫలితంగా ప్రజా ప్రభుత్వం, పార్టీ ప్రభుత్వంగా వ్యవహరించడం సర్వకాలావస్థల్లోనూ చూస్తూ ఉన్నాం. ఫలితంగా ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకమవుతున్నది. ప్రస్తుత వ్యవస్థలో ఎన్నికలు ఒక ఆట. ప్రజాస్వామ్యం పేరుతో ప్రజల నెత్తిన కుచ్చుటోపీలు పెట్టి, వారిని లాలిస్తుందో, పాలిస్తోందో తెలియని సందిగ్ధకర రాజకీయ పరిస్థితులు నేడు నెలకొని ఉన్నాయి. ఆ ఆవేదనల నుంచి పుట్టుకొచ్చినదే ఈ 'ఏడుకోలల బాయి' ఎన్నికల శతకం. ఈ శతకంలో లేనిదేది ఎన్నికల్లో లేదు. ఒక్కో పద్యాన్ని చదువుకుంటూ పోవడం తప్ప ఇంకేదో కొత్తగా విశ్లేషించాలని విమర్శకుడికీ అనిపించదు. మచ్చుకు ఈ పద్యం చూస్తే%ౌ "ఓటరా! పరికించి ఒకసారి చూడరా/ అభ్యర్థి అనువాడి లభ్యచరిత/ పౌరుడా! క్యాండేటు పల్కులన్ ఆలించు/ సత్యమ్ము ఎంతొ? అసత్యమెంతొ?/ వారు జేసెడి గొప్ప వాగ్దానముల లిస్టు/ ఓర్పుగా చూడోయి తీర్పునివ్వ/ మాటకూ చేతకూ మాలావు దూరాలు/ పెట్టువాడిని కనిపెట్టి చూడు/ మనల జేరిన యపుడన్న మాట తీరు/ మనము వెళ్లిన వేళలో మడత బడుట/ లేని వాడెవ్వడో గాంచు లెక్కలేసి/ అతనికిచ్చేయి నీ ఓటు అదిరిపోవు!/ మాయమాటల హామీల మర్మమెరిగి/ గుర్తులేకుండా ఓటెట్ల గుద్దుతావు?/ ఓరి ఎంకన్న! దోస్తుగా! ఒర్లుబోతు!/ ఒక్కమాటన్న వినవార! తిక్కలోడ!" ఓటరుకు అందించాల్సిన చైతన్యాన్ని అక్షరమక్షరంలో కవి ఒలికించాడు. ఎన్నికలు వచ్చినయంటే నేతలు చెప్పే మాటలకు, చేసే వాగ్దానాలకు అంతూ పొంతూ ఉండదు. కానీ పౌరుడు వివేచించగలగాలని కవి భావించాడు. ఇలాంటి పద్యాలను చదువుతున్నప్పుడు, ఆ భావాన్ని నెమరువేసుకుంటున్నప్పుడు నరసింహారెడ్డిలో దార్శనికుడు, మానవవాది ఎం.ఎన్.రాయ్ కనిపిస్తారు. ఒక విధంగా కవి ఏనుగు కూడా ప్రజాభివృద్ధిని కాంక్షిస్తూ రెండు పార్టీలు చాలదా? ప్రజలు అభివృద్ధి పథంలో నడవడానికి అని ఉద్బోధిస్తాడు. సంఘ సంస్కరణను గట్టిగా సంకల్పిస్తూ నరసింహారెడ్డి రచించిన పద్యాలు పాఠకుల్లోనే కాదు, ఏలికల్లో నూ, ప్రజలందరి హృదయాల్లోనూ నిలిచిపోతాయి. 'కవిత్వం కవిత్వం కోసం కాదు, అది సమాజ హితం కోసం అని నమ్మినవాడు' అని నరసింహారెడ్డిని ఉద్దేశించి గుడిపాటి ప్రస్తావించిన మాటలు, 'ఈ శతకం కవితా మ్యానిఫెస్టో' అన్న ఆచార్య ఎస్.రఘు మాటలు అక్షర సత్యాలు.

# బెంగళూరు తొక్కిసలాట ఘటన.. గాయపడిన వారికి నోటీసులు జారీ



బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద బుధవారం తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 11 మంది మరణించగా మరో 47 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద ఘటనపై మెజిస్టీరియల్ విచారణకు కర్ణాటక ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఘటనలో గాయపడిన 45 మందికి బెంగళూరు అర్బన్ జిల్లా డిప్యూటీ కమిషనర్ నోటీసులు జారీ చేశారు. జూన్ 11న తమ ముందు విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. ఈ మేరకు నోటీసులు జారీ చేశారు. గాయపడిన వారు ఈనెల 11న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల మధ్య బెంగళూరులోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న మెజిస్టీరియల్ కోర్టు ఆడిటోరియానికి చేరుకొని తమ వాంగ్మూలాలను నమోదు చేసుకోవాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఆర్‌సీబీ విజయోత్సవ వేడుక సందర్భంగా బుధవారం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 47 మందికిపైగా గాయాలపాలయ్యారు. ఈ విషాద ఘటనపై మెజిస్టీరియల్ విచారణ జరుపుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. తొక్కిసలాటకు కారణాలేంటి? తలెత్తిన లోపాలు, జవాబుదారీతనం వంటి అంశాలను పరిశీలించేందుకు డిప్యూటీ కమిషనర్, బెంగళూరు డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ 15 రోజుల్లోగా విచారణ చేస్తారని ప్రభుత్వం తెలిపింది.

# సూది లేకుండానే రక్త పరీక్షలు.. ఏఐతో టెస్టులు.. వెంటనే రిపోర్టులు.. ఎక్కడో కాదు మన దగ్గరే..



భారతదేశంలో మొట్టమొదటి సరిగా సూది అవసరం లేకుండానే రక్త పరీక్ష చేసి ఒక్క నిమిషంలోనే రిపోర్ట్ ఇచ్చే ఏఐ బేస్డ్ డయాగ్నొస్టిగ్ టూల్ ను నిలోఫర్‌లో అందుబాటులోకి తెచ్చారు. నిలోఫర్ హాస్పిటల్, సుశేనా హెల్త్ ఫౌండేషన్ తో కలిసి క్విక్ వైటల్స్ దీన్ని అందుబాటులోకి తెచ్చింది. వైద్య శాస్త్రం రోజు రోజుకు అభివృద్ధి చెందుతుంది. కంప్యూటర్‌ల నుండి మొబైల్ ఫోన్‌ల నుండి %జు, వీ=×% మెషీన్‌ల వరకు సాంకేతికత అభివృద్ధి, ఆధునిక అల్ట్రాసౌండ్, ల్యాబ్ పరీక్షలు చేయడంలో అద్భుతమైన కొత్త మార్గాలు శాస్త్రీయ ఆవిష్కరణలు అందుబాటులోకి వస్తున్నాయి.. ఈ క్రమంలోనే.. భారతదేశంలో మొట్టమొదటి సరిగా సూది అవసరం లేకుండానే రక్త పరీక్ష చేసి ఒక్క నిమిషంలోనే రిపోర్ట్ ఇచ్చే ఏఐ బేస్డ్ డయాగ్నొస్టిగ్ టూల్ ను నిలోఫర్‌లో అందుబాటులోకి తెచ్చారు. నిలోఫర్ హాస్పిటల్, సుశేనా హెల్త్ ఫౌండేషన్ తో కలిసి క్విక్ వైటల్స్ దీన్ని అందుబాటులోకి తెచ్చింది. ఫోటోప్లెథిస్మోగ్రఫీ ద్వారా మొబైల్ లో ఫేస్ స్కానింగ్ ద్వారా 20 నుండి 30 సెకన్లలోనే టెస్టులు పూర్తవుతాయి. ఈ పరీక్ష విధానాన్ని మొదట నిలోఫర్ లోకి అందుబాటులోకి తెచ్చి నెక్ట్ మహారాష్ట్ర లో ప్రవేశపెడుతున్నాని సంస్థ నిర్వాహకులు తెలిపారు. నిలోఫర్ ఆసుపత్రిలో పిల్లలకు, గర్భిణులకు ఇలాంటి టెస్టుల ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిలోఫర్ వైద్యులు తెలిపారు. ఇది పిల్లలు, గర్భిణీ స్త్రీలకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. భారతదేశంలో ఈ పరివర్తనాత్మక కార్యక్రమంను అందుబాటులోకి వచ్చింది. అమ్మత్ స్వస్త్ భారత్‌తో ఆరోగ్య పర్యవేక్షణ ఇక సెల్ఫీ తీసుకున్నంత సులభం. మొబైల్ ఫేస్ స్కానింగ్ టెక్నాలజీ కీలకమైన ఆరోగ్య సమాచారాన్ని వేగవంతమైన రీతిలో అందిస్తుంది. దీనితో రక్తపోటు, హార్ట్ రేట్, హీమోగ్లోబిన్ ఏ1సి వంటివి తెలుసుకోవచ్చు. ఈ పరీక్షలు 20 -60 సెకన్ల లోనే పూర్తవుతాయి. త్వరలోనే ఈ సేవలను దేశంలో కూడా అందుబాటులోకి తీసుకురానున్నామని నిర్వాహకులు తెలిపారు.

# తరచుగా బాత్రూంలోకి పరిగెడుతున్నారా..? వామ్మో.. ఆ డేంజర్ వ్యాధుల లక్షణం కావొచ్చు..



నేటి బిజీ జీవితంలో.. మనం తరచుగా మన శరీరం ఇచ్చే సంకేతాలను విస్మరిస్తాము. కానీ తీవ్రమైన వ్యాధులను సూచించే కొన్ని లక్షణాలు ఉన్నాయి. తరచుగా మూత్ర విసర్జన.. థైరాయిడ్ లక్షణాలు కూడా అలాంటి సంకేతాలే.. వీటిని తేలికగా తీసుకోవడం చాలా ప్రమాదకరం.. నేటి బిజీ జీవితంలో.. మనం తరచుగా మన శరీరం ఇచ్చే సంకేతాలను విస్మరిస్తాము. కానీ తీవ్రమైన వ్యాధులను సూచించే కొన్ని లక్షణాలు ఉన్నాయి. తరచుగా మూత్ర విసర్జన.. థైరాయిడ్ లక్షణాలు కూడా అలాంటి సంకేతాలే.. వీటిని తేలికగా తీసుకోవడం చాలా ప్రమాదకరం. మీరు తరచుగా మూత్ర విసర్జన చేయాల్సి వచ్చినా.. అలాగే మీకు చాలా దాహం అనిపించినా.. ఇది యూరిన్ ఇన్ఫెక్షన్ కు సంబంధించిన సమస్య కావచ్చు. దీనికి అనేక కారణాలు, వ్యాధులు ఉండవచ్చు. రోజంతా తరచుగా మూత్ర విసర్జనకు ఏ వ్యాధులు కారణమవుతాయి.. వాటి ప్రధాన లక్షణాలు ఏమిటి..? వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో ఈ కథనంలో తెలుసుకోండి.. తరచుగా మూత్ర విసర్జన పలు వ్యాధులను సూచిస్తుంది.. అవేంటో తెలుసుకోండి.. డయాబెటిస్.. మాక్స్ హాస్పిటల్ డాక్టర్ రోహిత్ కుమార్ మాట్లాడుతూ.. మీరు రోజంతా తరచుగా మూత్ర విసర్జన చేయాల్సి వస్తే.. మీకు చాలా దాహం వేస్తే, అది డయాబెటిస్ సంకేతం కావచ్చు. డయాబెటిస్‌లో, శరీరం గ్లూకోజ్‌ను సరిగ్గా ప్రాసెస్ చేయలేకపోతుంది.. దీని కారణంగా మూత్రపిండాలు ఎక్కువ మూత్రాన్ని ఉత్పత్తి చేస్తాయి. మూత్ర మార్గ సంక్రమణ మహిళల్లో ఇది చాలా సాధారణం అని డాక్టర్ రోహిత్ వివరించారు. తరచుగా మూత్ర విసర్జన చేయడం, మూత్ర విసర్జన చేసేటప్పుడు మంట లేదా నొప్పి, దుర్వాసనతో కూడిన మూత్రం, ఇవన్నీ %ఖు×% లక్షణాలు కావచ్చు. దీనికి చికిత్స చేయకపోతే, అది మూత్రపిండాలకు చేరుకుంటుంది. ప్రోస్టేట్ సమస్యలు పురుషులలో, ప్రోస్టేట్ గ్రంథి విస్తరించడం వల్ల మూత్ర నాళంపై ఒత్తిడి పెరుగుతుంది, దీని వలన తరచుగా మూత్రవిసర్జన జరుగుతుంది, ముఖ్యంగా రాత్రి సమయంలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. అతి చురుకైన మూత్రాశయం ఈ స్థితిలో, మూత్రాన్ని బిగ పట్టుకోవడం కష్టం అవుతుంది. మూత్ర విసర్జన చేయాలనే కోరిక కొద్దిగా వచ్చినా, వెంటనే టాయిలెట్‌కి వెళ్లాలి. ఇది నాడీ సంబంధిత కారణాల వల్ల కూడా కావచ్చు. మందులు తీసుకోవడం లేదా చాలా నీరు త్రాగడం.. మూత్రవిసర్జన (మూత్ర విసర్జనను పెంచే మందులు) వంటి కొన్ని మందులు కూడా తరచుగా మూత్రవిసర్జనకు కారణమవుతాయి. వేసవి కాలంలో ఎక్కువ నీరు త్రాగడం వల్ల కూడా ఈ ఫ్రీక్వెన్సీ పెరుగుతుంది. అయితే.. తరచుగా మూత్ర విసర్జన లక్షణాలను గమనిస్తే.. వెంటనే వైద్య నిపుణులను సంప్రదించి వారు సూచించిన విధంగా చికిత్స పొందండి..

# ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి? అద్భుతమైన చిట్కాలు!



సహజంగా ఉల్లిపాయలు కోసేటప్పుడు కళ్ల నుంచి నీళ్లు రావడానికి ప్రధాన కారణంగా అందులో ఉండే ఎంజైమ్‌లు. ఉల్లిపాయను కోసినప్పుడు దానిలో ఉన్న ఈ వాయువులలో ఒకటి బయటకు వస్తుంది. దీని నుంచి దీనిని సై ప్రొపనెథియల్ ఆక్సైడ్ అంటారు. ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్ల రావడంతో ఇబ్బందలుఉ పడుతుంటారు. మరి నీళ్లు రాకుండా, కంట్లో మంట రాకుండా ఉండాలంటే ఏం చేయాలో తెలుసా? ఈ అద్భుతమైన ట్రిక్స్ ఉపయోగిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు.

## కన్నీళ్లు ఎందుకు వస్తాయి?

సహజంగా ఉల్లిపాయలు కోసేటప్పుడు కళ్ల నుంచి నీళ్లు రావడానికి ప్రధాన కారణంగా అందులో ఉండే ఎంజైమ్‌లు. ఉల్లిపాయను కోసినప్పుడు దానిలో ఉన్న ఈ వాయువులలో ఒకటి బయటకు వస్తుంది. దీని నుంచి దీనిని సై ప్రొపనెథియల్ ఆక్సైడ్ అంటారు. ఇది కంటి పొరను ఇబ్బంది పెడుతుంది. దీని వల్ల కళ్ళ నుండి కన్నీళ్లు రావడం ప్రారంభమవుతుంది. కొన్ని హోమ్ రెమిడీస్ పాటిస్తే కంటి నీళ్లను నివారించవచ్చుంటున్నారు నిపుణులు.

## గాగుల్స్ వాడకం:

ఉల్లిపాయలు కోసేటప్పుడు మీరు గాగుల్స్ ఉపయోగించవచ్చు. కళ్లకు గాలి తగలకుండా ఉండే ప్రత్యేక రకం గాగుల్స్ ఇది. ఈ విధంగా వాయువు మీ కళ్ళకు చేరదు. దీని వల్ల ఉల్లిపాయలు కోసేటప్పుడు కన్నీళ్ల రావు. ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి? అద్భుతమైన చిట్కాలు! సహజంగా ఉల్లిపాయలు కోసేటప్పుడు కళ్ల నుంచి నీళ్లు రావడానికి ప్రధాన కారణంగా అందులో ఉండే ఎంజైమ్‌లు. ఉల్లిపాయను కోసినప్పుడు దానిలో ఉన్న ఈ వాయువులలో ఒకటి బయటకు వస్తుంది. దీని నుంచి దీనిని సై ప్రొపనెథియల్ ఆక్సైడ్ అంటారు. ఇది..



# అంతర్జాతీయ క్రికెట్ వదిలి టీ20ల్లో ఆడుకో'- కరుణ్? నాయర్?కు ఓ ప్రముఖ క్రికెటర్ సలహా!

### భారత జట్టులో మళ్లీ ఆడే అవకాశం పొందిన నాయర్?- ?

### 8 ఏళ్ల తర్వాత రీ ఎంట్రీ- తాజాగా జరిగిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించిన నాయర్?!

భారత క్రికెటర్? కరుణ్? నాయర్ ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ భారత జట్టులోకి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ జట్టులో ఆడే అవకాశం పొందాడు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ఇంటర్వ్యూలో రెండు సంవత్సరాల క్రితం జరిగిన ఓ ?సంఘటనను అతడు పంచుకున్నాడు. తనను అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అవమని ఓ ప్రముఖ క్రికెటర్ సూచించాడని అందులో చెప్పాడు. ఆర్థికంగా నమ్మకాన్నిచ్చే ఫ్రాంఛైజీ టీ20 లీగ్‌లు ఆడుకోమని తనకు సూచించాడని అందులో వివరించాడు. నాయర్? మాత్రం దేశవాళీల్లో రాణించి జాతీయజట్టులోకి తిరిగి ప్రవేశించాడు. ఈ నెల 20 నుంచి ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌కు భారత జట్టు తరఫున ఎంపికయ్యాడు. టీమ్‌ఇండియా ప్రకటించిన 18 మంది సభ్యుల బృందంలో ఒకడిగా చోటు దక్కించుకున్నాడు.




## 'ఇంటర్వ్యూలో కరుణ్?నాయర్'?

'నాకు ఇప్పటికీ గుర్తుంది. ఓ ప్రముఖ భారత క్రికెటర్ రెండు సంవత్సరాల క్రితం నాకు ఫోన్ చేశాడు. నన్ను అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోమన్నాడు. ఆర్థికంగా నమ్మకం కోసం విదేశీ టీ20 లీగుల్లో ఆడమని సూచించాడు. అతడు చెప్పినట్లు చేయడం సులువే. కానీ నా లక్ష్యం తిరిగి భారత జట్టులో ఆడటమే. ఈ సంఘటన రెండేళ్ల క్రితం జరిగింది. కానీ ఇప్పుడు నేను టీమ్ ఇండియాలో చోటు దక్కించుకున్నాను" అని ఇంటర్వ్యూలో కరుణ్ నాయర్ అన్నాడు. అతడు ప్రస్తుతం మంచి ఫామ్‌లో కనిపిస్తున్నాడు. తాజాగా ఇంగ్లాండ్ లయన్స్‌తో ఇండియా ఏ జట్టుతో తలపడినా అనధికారిక టెస్ట్ మ్యాచ్?లో అతడు అద్భుతంగా బ్యాటింగ్ చేసి డబుల్ సెంచరీ సాధించాడు. ప్రస్తుత భారత జట్టు కోచ్ గౌతమ్ గంభీర్ కూడా కరుణ్ నాయర్‌కు మద్దతుగా నిలుస్తున్నాడు. ఈ సందర్భంగా గంభీర్?, నాయర్?ను ఉద్దేశించి కొన్ని మాటలు మాట్లాడారు. 'మీరు ఎన్ని పరుగులు చేసినా అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే ఎప్పటికీ వదులుకోని మనస్తత్వం. అదే మిమ్మల్ని తిరిగి జట్టులోకి తీసుకువచ్చింది. ఇది మొత్తం ప్రపంచానికి స్ఫూర్తినిచ్చే విషయం' అని అన్నాడు. అలాగే కౌంటీ క్రికెట్ ఆడిన అనుభవం ఉన్న కరుణ్ టీమ్‌ఇండియాకు ఎంతో మేలు చేస్తాడని గౌతమ్ గంభీర్ తన అభిప్రాయం వ్యక్తంచేశాడు. కరుణ్? నాయర్ 2023-2024 కౌంటీ ఛాంపియన్‌షిప్ సీజన్లలో నార్తాంప్టన్‌షైర్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 10 మ్యాచ్‌ల్లో 736 పరుగులు చేశాడు. ఇందులో చిరస్మరణీయమైన ఓ డబుల్ సెంచరీ కూడా ఉంది. అలాగే 2024-2025 రంజీ ట్రోఫీలో విదర్భకు ప్రాతినిధ్యం వహించిన అతడు 16 ఇన్నింగ్స్‌ల్లో 863 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు, రెండు అర్ధ సెంచరీలున్నాయి. విజయ్ హజారే ట్రోఫీలో ఎనిమిది ఇన్నింగ్స్‌లో ఏకంగా 779 పరుగులు చేశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2024, 2025లో (టీ20) ఆరు ఇన్నింగ్స్‌ల్లో 255 పరుగులు చేశాడు.

# టీమ్ ఇండియా హెడ్? కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్- ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ కోసం!

### భారత్- ఇంగ్లాండ్ టెస్టు సిరీస్- తల్లి అనారోగ్యంతో ఇండియాకు వచ్చిన గౌతమ్ గంభీర్?- టీమ్ ఇండియాకు హెడ్ కోచ్?గా వీవీఎస్ లక్ష్మణ్




టీమ్ ఇండియా హెడ్? కోచ్?గా వీవీఎస్? లక్ష్మణ్ బాధ్యతలు? చేపట్టనున్నట్లు సమాచారం. తల్లి అనారోగ్యం వల్ల గౌతమ్ గంభీర్? అందుబాటులో ఉండే పరిస్థితులు లేకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. గంభీర్ తప్పుకోవడానికి కారణం ఏమిటి? ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌కు టీమ్ ఇండియా సిద్ధమవుతోంది. సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో, కొత్త సారథి శుభ్‌మన్ గిల్ టీమ్ ఇండియాకు నేతృత్వం వహిస్తున్నాడు. దీనితో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే ఈ సిరీస్‌లో కొన్ని మ్యాచ్‌లకు టీమ్ ఇండియా హెడ్? కోచ్ గౌతమ్? గంభీర్ అందుబాటులో ఉండే పరిస్థితులు కనిపించడం లేదు. తన తల్లి ఆరోగ్యం పరిస్థితుల నేపథ్యంలో అతను ఇప్పటికే ఇంగ్లాండ్ నుంచి భారత్?కు తిరుగుపయనమయ్యాడు. ఈ నేపథ్యంలో టీమ్ ఇండియా హెడ్? కోచ్ బాధ్యతలను నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) ఛైర్మన్ వీవీఎస్ లక్ష్మణ్ చేపట్టనున్నట్లు సమాచారం. ప్రస్తుతం అండర్-19 జట్టు ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. అందువల్లనే లక్ష్మణ్ కూడా ప్రస్తుతం లండన్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలో గంభీర్ తిరిగి వచ్చేంత వరకు టీమిండియాకు ఆయన దిశానిర్దేశం చేయనున్నారని తెలుస్తోంది. గతంలో దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌కు వీవీఎస్? లక్ష్మణ్ కోచ్‌గా వ్యవహరించారు. భారత్, ఇంగ్లాండ్ మధ్య 5 టెస్టుల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ జూన్ 20న లీడ్స్‌లో మొదలవుతుంది. అయితే గౌతమ్ గంభీర్ తిరిగి ఇంగ్లాండ్ ఎప్పుడు వెళ్తాడన్న దానిపై స్పష్టమైన సమాచారం లేదు.

# బుమ్రా-గిల్ అదిరిపోయే స్కెచ్..







టీమిండియా గెలుపు కోసం పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రాతో కలిసి స్కెచ్ వేస్తున్నాడట కెప్టెన్ శుబ్‌మన్ గిల్. ఇంగ్లండ్ బెండు తీసేందుకు భారీ ప్లాన్స్ రచిస్తున్నాడట. మరి.. ఆ స్కెచ్ ఏంటో ఇప్పుడు చూద్దాం.. ఇంగ్లండ్‌తో ప్రతిష్టాత్మక టెస్ట్ సిరీస్‌కు జోరుగా సిద్ధమవుతోంది భారత జట్టు. 5 టెస్టుల సిరీస్‌లో ఆతిథ్య జట్టు బెండు తీయాలని భావిస్తోంది టీమిండియా. ప్రతికూల పరిస్థితులు భయపెడుతున్నా తగ్గేదేలే అని అంటోంది. ప్రాక్టీస్ సెషన్స్‌లో గంటల కొద్దీ శ్రమిస్తున్న మెన్ ఇన్ బ్లూ.. ప్రత్యర్థి జట్టును వదలొద్దనే పంతంతో కనిపిస్తోంది. ఈ తరుణంలో పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రాతో కలిసి అదిరిపోయే స్కెచ్ వేస్తున్నాడట కొత్త కెప్టెన్ శుబ్‌మన్ గిల్. ఇంగ్లండ్ పసిగట్టే లోపే వేసేయాలని చూస్తున్నాడట. మరి.. గిల్ వ్యూహం ఏంటి.. అనేది ఇప్పుడు చూద్దాం.. ఐపీఎల్‌కు ముందు వరకు గాయంతో బాధపడిన బుమ్రా.. క్యాష్ రిచ్ లీగ్‌లో ఆలస్యంగా ఎంట్రీ ఇచ్చాడు. ఆ టోర్నీలో అదరగొట్టిన ఏస్ పేసర్.. ఇప్పుడు ఇంగ్లండ్‌తో సిరీస్‌లో దుమ్మురేపాలని చూస్తున్నాడు. పేస్, స్వింగ్.. ఇలా తన బౌలింగ్‌కు బాగా నప్పే కండీషన్స్‌లో ఆతిథ్య జట్టు బెండు తీయాలని అనుకుంటున్నాడు. అయితే పూర్తిగా కోలుకోనందున బుమ్రా ఎన్ని మ్యాచులు ఆడతాడో కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. అతడు 3 టెస్టులే ఆడతాడని సెలెక్టర్లు చెప్పినా.. ఆ మూడు టెస్టులు ఏవో క్లారిటీ ఇవ్వలేదు. హెడ్ కోచ్ గౌతం గంభీర్ కూడా బుమ్రా ఏయే మ్యాచుల్లో ఆడతాడో బయటపెట్టడం లేదు.

## మొత్తం సిరీస్‌కు..

బుమ్రా 2 లేదా 3 కంటే ఎక్కువ టెస్టుల్లో ఆడబోడని భారత క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. కానీ గిల్ ప్లానింగ్ మరోలా ఉందట. జట్టుకు అవసరమైన సమయంలోనే అతడ్ని బౌలింగ్‌కు దించాలని ప్లాన్ చేస్తున్నాడట. వికెట్లు కావాల్సిన దశలో, ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచాల్సిన సమయంలోనే బుమ్రా చేతికి బంతి ఇవ్వాలని భావిస్తున్నాడట. జస్‌ప్రీత్ ఎప్పుడెప్పుడు బౌలింగ్‌కు దిగుతాడా? అనే ఆలోచనలతో ఇంగ్లండ్‌ను వెయిటింగ్‌లో ఉంచి.. హఠాత్తుగా అతడ్ని దింపి షాక్ ఇవ్వాలని చూస్తున్నాడట. అంతేకాదు.. ఒక్కో మ్యాచ్‌కు అవసరమైనప్పుడే వాడుకుంటూ మొత్తం సిరీస్ అతడి సేవలు వినియోగించుకోవాలని గిల్ ఆలోచనలు చేస్తున్నాడట. దీనికి బుమ్రా ఓకే చెప్పాడని.. ఫిట్‌నెస్ విషయంలో ఇబ్బందులు రానంత వరకు ఈ విషయంలో వెనుకాడేది లేదని మాట ఇచ్చాడని తెలుస్తోంది. ఈ ప్లాన్ గనుక వర్కౌట్ అయితే ఇంగ్లండ్‌కు దబిడిదిబిడేనని నెటిజన్స్ అంటున్నారు.

# రవిచంద్రన్ అశ్విన్‌పై బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు..




టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ బాల్ ట్యాంపరింగ్ వివాదంలో చిక్కుకున్నాడు. తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో దిండిగల్ డ్రాగన్స్‌కు సారథ్యం వహిస్తున్న అశ్విన్.. బాల్ ట్యాంపరింగ్ పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. అశ్విన్ బంతి స్వరూపాన్ని మర్చేందుకు ప్రయత్నించాడని మధురై పాంథర్స్ జట్టు ఫిర్యాదు చేసింది. టీఎన్‌పీఎల్ 2025 సీజన్‌లో భాగంగా జూన్ 14న దిండిగల్ డ్రాగన్స్, మధురై పాంథర్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో మధురైను 9 వి?కెట్ల తేడాతో దిండిగల్ ఓడించింది. ఈ మ్యాచ్‌లో అశ్విన్ బాల్ టాంపరింగ్ పాల్పడ్డారని మధురై పాంథర్స్ సీఈవో డి. పూజ టీఎన్‌పీఎల్ నిర్వాహకులకు లేఖ రాశారు. "ఇటీవల దిండిగల్ డ్రాగ్సన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బాల్ ట్యాంపరింగ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో అశ్విన్, అతడి సహచరులు రసాయనాల్లో ముంచిన టవళ్లతో బంతిని పదే పదే తుడిచారు. మేము అలా చేయవద్దని హెచ్చరించినప్పటికి మా మాట వినలేదు. అలా చేయడంతో బంతి బరువుగా మారింది. ట్యాంపరింగ్ కారణంగా బ్యాటర్ బంతిని కొట్టినప్పుడు లోహ ధ్వని విన్పించింది. ప్రస్తుతం ఇదే విషయంపై మా సాంకేతిక బృందం పనిచేస్తోంది. ఇందుకు సంబంధించిన ఆధారాలను టీఎన్‌పీఎల్‌కు సమర్పిస్తాము" అని లేఖలో పేర్కొంది. ఈ వివాదంపై టీఎన్‌పీఎల్ సీఈవో ప్రసన్న కన్నన్ స్పందించారు. "దిండిగల్ డ్రాగన్స్ బాల్ ట్యాంపరింగ్ చేసిందన్న ఫిర్యాదు మాకు అందింది. ఆ ఫిర్యాదును మేము స్వీకరించాము. వారు చేసిన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను సమర్పించాలని కోరాము. ఆరోపణలలో ఏదైనా నిజం ఉందని అనిపిస్తే స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేస్తాము. అదేవిధంగా తగిన ఆధారాలు లేకుండా ఓ ఆటగాడు లేదా ఏదైన ఫ్రాంఛైజీపై ఆరోపణలు చేయడం సరికాదు. మధురై సరైన ఆధారాలు అందించకపోతే ఆంక్షలను ఎదుర్కొక తప్పదు. ఈ టోర్నీలో ఏ ఫ్రాంఛైజీ అయినా టీఎన్‌పీఎల్ అందించిన టవల్స్‌ను మాత్రమే ఉపయోగించి బంతి తడిని పోగట్టాలి. సిక్స్ కొట్టిన లేదా అవుట్ అయినా, ఓవర్ పూర్తి అయిన తర్వాత ప్రతీ సారి అంపైర్‌లు బంతిని చెక్ చేస్తారు. అయితే ఈమ్యాచ్ సమయంలో బంతిలో వారికి ఎటువంటి సమస్య కనిపించలేదని కన్నన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆ రోజునే ఇండో-పాక్ ఫైట్.. ఫ్యాన్స్‌కు పూనకాలే!



భారత్-పాకిస్థాన్ నడుమ దాదాపుగా అన్ని సంబంధాలు తెగిపోయాయి. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఇండియా ఆపరేషన్ సిందూర్ నిర్వహించడం, బదులుగా శత్రుదేశం కూడా దాడులకు తెగబడటం, వాటిని మన రక్షణ బలగాలు సమర్థంగా తిప్పికొట్టడం తెలిసిందే. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గినప్పటికీ సంబంధాల్లో మాత్రం ప్రతిష్టంభన కొనసాగుతోంది. క్రికెట్ కూడా ఇందుకు మినహాయింపేమీ కాదు. శత్రుదేశంతో క్రికెట్ రిలేషన్స్‌ను పూర్తిగా తెంచేసే దిశగా బీసీసీఐ సమాలోచనలు చేస్తోందని వినిపిస్తోంది. ఈ తరుణంలో భారత్-పాకిస్థాన్ వరల్డ్ కప్ వార్‌పై ఓ అప్‌డేట్ వచ్చింది. ఇరు జట్లు త్వరలో బరిలోకి దిగి తాడోపేడో తేల్చుకోనున్నాయని తెలుస్తోంది. మరి.. ఇండో-పాక్ క్రికెట్ వార్ ఏ రోజు జరగనుందో ఇప్పుడు చూద్దాం..

## పాక్ మ్యాచులు అక్కడే..?

ఐసీసీ ఉమెన్స్ వన్డే వరల్డ్ కప్-2025లో భాగంగా భారత మహిళలు-పాకిస్థాన్ మహిళల నడుమ కీలక మ్యాచ్ జరగనుంది. అక్టోబర్ 5వ తేదీన జరిగే ఈ పోరుకు కొలంబోలోని ప్రేమదాస స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుందని తెలుస్తోంది. పాకిస్థాన్ జట్టు ఆడే అన్ని మ్యాచులు ఈ మైదానంలోనే జరుగుతాయని సమాచారం. చాంపియన్స్ ట్రోఫీ-2025 టీమిండియా మ్యాచుల విషయంలో భారత క్రికెట్ బోర్డు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మధ్య వివాదం తలెత్తిన నేపథ్యంలో ఇండో-పాక్ ఉమెన్స్ టీమ్స్ మ్యాచ్‌ను హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించనున్నారని వినిపిస్తోంది.



## ఆ కోపంతోనే..!

మహిళల ప్రపంచ కప్-2025కు భారత్ ఆతిథ్యం ఇస్తోంది. టోర్నీలో 28 మ్యాచులు జరగనున్నాయి. నవంబర్ 2న జరిగే ఫైనల్ మ్యాచ్‌తో మెగా టోర్నీ ముగుస్తుంది. బెంగళూరుతో పాటు గుహవాటి, విశాఖపట్నం మ్యాచులకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అయితే చాంపియన్స్ ట్రోఫీ-2025కు భారత జట్టును తమ దేశానికి బీసీసీఐ పంపకపోవడంతో కోపంతో రగిలిపోతున్న పాకిస్థాన్.. ఉమెన్స్ వరల్డ్ కప్‌కు తమ టీమ్‌ను ఇండియాకు పంపేందుకు నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇండో-పాక్ మ్యాచ్‌ను కొలంబోలో నిర్వహించాలని ఐసీసీ నిర్ణయించిందని సమాచారం. పాక్ జట్టు గెలుపోటములను బట్టి సెమీస్, ఫైనల్స్‌ను భారత్‌లో నిర్వహించాలా? లేదా కొలంబోలో జరపాలా? అనేది తేల్చుతారట.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com